

16లో...

## రామయ్య హుండీ ఆదాయం
## రూ.2,08,56,332

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 32

సహర్

ఉ॥ 04 : 40



ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శుక్రవారం 07, ఏప్రిల్ 2023 16 పేజీలు





# 14న వైభవంగా అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహావిష్కరణ

గొర్రెలు పంపిణీకి శ్రీకారం

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతి కుమారి

ఖమ్మం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహావిష్కరణ ఏప్రిల్ 14న వైభవోపేతంగా జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఆమె రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి గొర్రెల పంపిణీ, అంబేద్కర్ జయంతి వేడుకలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించారు.

16లో...

# సౌకర్యాల లేమితో.. సతమతం

ఎండ వేడిమికి ఇబ్బందులు పడుతున్న కూలీలు

గ్రామాల్లో ముమ్మరంగా కొనసాగుతున్న పనులు

ఉపాధి హామీ పనుల వద్ద మౌలిక వసతులు లేకపోవడంతో కూలీలు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. పనులు జరిగే వద్ద టెంట్లు ఏర్పాటు చేయకపోవడంతో చెట్ల కింద కూలీలు కొంత సేపు తలదాచుకుని సేద తీరుతున్నారు. కూలీలు ఉదయం 8 గంటలకే ఉపాధి పనులకు వెళ్తున్నారు. టెంట్లు లేకపోవడం, మెడికల్ కిట్‌లు ఇవ్వకపోవడం, మంచి నీటి సౌకర్యం కల్పించకపోవడంతో కూలీలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ఎండ వేడిమిని తట్టుకోలేక సమీపంలోని చెట్లను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా సర్కార్ స్పందించి పని ప్రదేశంలో వసతులు కల్పించాలని కూలీలు కోరుతున్నారు.

వివరాలు 2లో..

కొత్తగూడెం, ప్రభాతవార్త





నిర్దిష్ట గడువులోగా చెల్లించేవారికి 5శాతం రాయితీ

బకాయిలు పేరుకుపోకుండా చేయడమే లక్ష్యం

ఈనెలాఖరు వరకు గడువు

ప్రత్యేక కేంద్రాలు తెరవాలని ఉన్నతాధికారుల ఆదేశాలు

# ముందస్తు ఆస్తి పన్ను చెల్లించే వారికి ఎర్లీబర్డ్ పథకం

2లో..

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త: మున్సిపాలిటీల్లో ముందస్తుగా ఆస్తిపన్ను చెల్లించే వారికి ప్రభుత్వం ఎర్లీబర్డ్ పథకాన్ని అమలు చేస్తోంది. నిర్ధిష్ట గడువులోగా చెల్లించిన వారికి పన్నులో 5శాతం రాయితీ కల్పి స్తోం ది. ఈనెల 30వరకు అవకాశం ఇస్తోం ది. ఈమేరకు మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.




# పేదల కళ్లల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు

మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



16లో...

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నగరంలోని నయాబజార్ హైస్కూల్, రిక్కాబజార్ హైస్కూల్, ఖాజీపుర ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి



2లో...

# సౌకర్యాల లేమితో.. సతమతం

(మొదటి పేజీ తరువాయి..)

ఎండ తీవ్రత పెరుగుతుంది. మంచి నీళ్లు తాగి బాటిల్ అక్కడ పెట్టేలోపే గొంతు ఆరి తిరిగి దాహం వేస్తుంది. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పైపైకి పోతున్నాయి. మండుతున్న ఎండల్లో ఉపాధి పనులు చేయాలంటే కూలీలు నానా అవస్థలు పడుతున్నారు. పనులు చేసే చోట సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శిస్తున్నారు. గ్రామాల్లో కూలీల వలసల నివారణకు గాను 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కూలీలకు ఉపాధి కల్పించేందుకు సంవత్సరంలో 100 రోజులు పనులు కల్పిస్తున్నారు. ఏప్రిల్ నెల నుండి కూలీల వేతనాలు కూడా పెంచారు. కానీ పనుల వద్ద మాత్రం సౌకర్యాలు కల్పించకపోవడంతో ఉపాధి కూలీలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. పనులకు ఉపయోగించే పారలు, గడ్డపారలు తదితర వస్తువులను పనులకు వెళ్లే కూలీలే తీసుకెళ్లి పనులు అవగానే తిరిగి ఇళ్లకు తెచ్చుకుంటున్నారు. అంతే కాకుండా పనుల వద్ద తగిన సౌకర్యాలు కల్పించకపోవడంతో అధికారులు విమర్శలపాలవుతున్నారు. మౌళిక వసతులు లేక ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. పనులు జరిగే వద్ద టెంట్లు ఏర్పాటు చేయకపోవడంతో చెట్ల కింద కూలీలు కొంత సేపు తలదాచుకుని సేద తీర్చుకుంటున్నారు. ఇళ్లల్లో పనులు పూర్తి చేసుకుని ఉదయం 8 గంటలకే ఉపాధి పనులకు వెళ్తున్నారు. టెంట్లు లేకపోవడం, మెడికల్ కిట్లు ఇవ్వకపోవడం, మంచి నీటి సౌకర్యం కల్పించకపోవడంతో కూలీలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ఎండ వేడిమిని తట్టుకోలేక సమీపంలోని చెట్లను ఆశ్రయిస్తున్నారు. మంచి నీళ్లు కూడా కూలీలు ఇంటి వద్ద నుండి బాటిల్స్‌లో తెచ్చుకుని తాగుతున్నారు. టెంట్లు, మంచి నీళ్ల ఏర్పాటుకు నిధుల కొరతే కారణమని అధికారులు అంటున్నారు. కానీ కూలీలు పడుతున్న ఇబ్బందులు మాత్రం గుర్తించడం లేదు. జిల్లాలోని రెండు మాసాలుగా ఉపాధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఏప్రిల్, మే మాసాల్లో పనులు మరింత వేగవంతం కానున్నాయి. ఈ నేపథ్యంలో పనుల వద్ద సౌకర్యాలు కల్పించకపోవడం సరైంది కాదని కూలీలు అంటున్నారు. ఇదిలా ఉండగా పనులకు వచ్చే కూలీల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసేందుకు గాను నూతన సాంకేతిక పద్ధతిని అవలంభిస్తున్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా పనులకు హాజరైన వారి వివరాలు పోర్టల్‌లో నమోదు చేస్తారు. వేతనాలు రూ. 257 నుండి రూ. 272లకు పెంచారు. పెంచిన రూ. 15 ఈ ఏప్రిల్ మాసం నుండి అమలు చేస్తున్నారు. పనుల వద్ద ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు మాత్రం అందుబాటులో ఉంచుతున్నారు. మెడికల్ కిట్‌లు మాత్రం అందజేయడం లేదని కూలీలు అంటున్నారు. ఎండలకు పని చేస్తున్న నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా ఉండేందుకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను మాత్రం అధికారులు అందుబాటులో ఉంచారు. ప్రస్తుతం గ్రామాల్లో కుంటలు, చెరువుల్లో పూడికతీత పనులు, హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణ, నర్సరీల నిర్వాహణ, ఫీడర్ ఛానెల్ పనులు, రహదారులకు ఇరువైపులా కంపచెట్ల తొలగింపు, కందకాలు తవ్వడం తదితర పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. జాబ్‌కార్డు తీసుకున్న కూలీలంతా పనులకు వెళ్తూ ఎంత పని చేశారో ఎప్పటికప్పుడు మస్టర్లలో నమోదు చేయించుకుంటున్నారు. ఎండలు తీవ్రమవడంతో కూలీలు వ్యవసాయ పనులకు వెళ్లడం లేదు. ఉదయం వేళల్లోనే ఉపాధి పనులు పూర్తి చేసుకుని ఇంటి ముఖం పడుతున్నారు. ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి నియమించడంతో గ్రామాల్లో ఉపాధి పనులను మరింత వేగవంతం చేశారు. సౌకర్యాలను మాత్రం కల్పించకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అధికారులు స్పందించి టెంట్లు, మంచి నీరు, మెడికల్ కిట్‌ల తదితర మౌళిక సౌకర్యాలు కల్పించాలని పలువురు కూలీలు కోరుతున్నారు.



# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యశిబిరాన్ని పరిశీలించి, వేసవి దృష్ట్యా ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయ్యింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్‌తో లోనికి ఎవ్వరిని అనుమతించవద్దని, డీఈవో, చీఫ్ సూపరింటెండెంట్లు నుండి పరీక్షా విధుల్లో అందరిని, వైద్య సిబ్బందితో సహా ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి అనుమతించాలని అన్నారు. ప్రహరి గోడ సరిగా లేనిచోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలన్నారు.

# ముందస్తు ఆస్తిపన్ను చెల్లించేవారికి ఎర్లీబర్డ్ పథకం

(మొదటి పేజీ తరువాయి..)

**ఎర్లీబర్డ్ పథకంపై విస్తృత ప్రచారం..**

పురపాలికల్లో నిర్వహణ ఖర్చుకు అవసరమైన సాధారణ నిధి సమీకరణకు పురపాలకశాఖ ఎర్లీబర్డ్ పథకంపై విస్తృత ప్రచారం కల్పించి ముందస్తుగా ఆస్తిపన్ను రాబట్టే దిశగా మున్సిపల్ అధికారులు కసరత్తు ప్రారంభించారు. బల్దియాలకు సాధారణ నిధి కింద వచ్చే నల్లాపన్నుతో పాటు దుకాణాల అద్దె, వర్తకపన్ను, వాణిజ్య ప్రకటనలపై వచ్చే ఆదాయంతో పోలిస్తే ఆస్తిపన్ను కీలకం. దీనిని ముందస్తుగానే వసూలు చేయడం ద్వారా అటు బల్దియాకు ఆదాయం సమకూర్చుకోవడమే కాకుండా మరోవైపు చెల్లింపుదారులను ప్రోత్సహించుఏదుకు పన్నులో 5శాతం రాయితీ పొందే అవకాశాన్ని పురపాలక శాఖ కల్పించింది. గత ఏడాది ముందస్తుగా ఆస్తిపన్ను చెల్లించేందుకు చాలామంది ముందుకు రావడంతో అదే ఉత్సాహంతో ఈసారి కూడా సాధ్యమైనంతమేర ఆస్తిపన్ను వసూలు చేయాలని అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈనెల 30తేదీ వరకు చెల్లింపులకు అవకాశం ఉన్న నేపథ్యంలో ఎర్లీబర్డ్ పథకం గురించి ప్రభాతవార్త ప్రత్యేక కథనం..

**అర్హులెవరంటే..**

2022–23 ఆర్థిక సంవత్సరంలో నివాస, నివాసేతర ఆస్తులపై ఎలాంటి బకాయిలు లేకుండా పన్ను పూర్తిగా చెల్లించినవారు ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన ఎర్లీబర్డ్ పథకానికి అర్హులు. రాయితీ పొందాలనుకునే వారు గతేడాది తమ ఆస్తిపన్నును పూర్తిగా చెల్లించి ఈ ఏడాదికి సంబంధించి ముందస్తుగా చెల్లిస్తే వారికి కూడా రాయితీ ఇవ్వనున్నారు.

**బకాయిలు పేరుకుపోకుండా చేయడమే లక్ష్యం..**

పురపాలికలకు ముఖ్య ఆదాయ వనరుల్లో ఒకటైన సాధారణ నిధి వసూళ్లు బల్దియాలకు తలనొప్పిగా మారుతున్నాయి. ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి చేయగలిగితే తప్ప పూర్తిస్థాయిలో పన్నుల వసూలు సాధ్యం కావడం లేదు. ఒక్కోసారి బకాయిలు పేరుకుపోయి మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులు నిలిచిపోవడంతోపాటు బిల్లుల చెల్లింపులు, సిబ్బంది కార్మికుల జీత భత్యాలకు కష్టంగా మారుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని పురపాలక శాఖ ఎర్లీబర్డ్ ద్వారా ముందస్తు పన్నులు కట్టేవారికి రాయితీ ప్రకటించింది.

**ప్రత్యేక కేంద్రాల ఏర్పాటు..**

మున్సిపాలిటీల్లో ఎర్లీబర్డ్ పథకం అమల్లో భాగంగా ప్రత్యేక కేంద్రాలు తెరవాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. వార్డుల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టాలని నిర్ణయించారు. బిల్‌కలెక్టర్లకు నిర్ణీత లక్ష్యాలు విధించనున్నారు. ఈ పథకంపై నిత్యం నివేదికలను సమర్పించాలని ఉన్నతాధికారులు సూచించారు. ఏటా ఆస్తిపన్నులో వడ్డీ మాఫీ అమలు చేస్తున్నారు. కోవిడ్ వేళ రూ.10వేల లోపు ఆస్తిపన్ను కలిగినవారికి 50శాతం మాఫీ చేశారు.

# అంగరంగ వైభవంగా గోవిందరాజుల రథోత్సవం

**ఘనంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం… సకల సదుపాయలతో పూర్వ వైభవాన్ని తీసుకొచ్చిన ఎమ్మెల్యే నన్నపునేని**

ప్రభాతవార్త– పోచమ్మమైదాన్:

వరంగల్ తూర్పు నియోజకవర్గం 27వ డివిజన్ పరిధిలోని గిర్మాజీపేట ప్రాంతంలో ప్రసిద్ది చెందిన శ్రీగోవిందరాజులస్వామి ఆలయం,గుట్ట ప్రాంతం నేడు శోభాయమానంగా మారింది. ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చొరవ, ప్రత్యేకదృష్టితో గోవిందరాజుల స్వామి వారి జాతరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ పూర్వ వైభవం తీసుకొచ్చిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. వందల ఏండ్ల చరిత్ర కలిగిన గోవిందరాజుల గుట్ట ప్రాంతాన్ని ఆలయాన్ని గత పాలకులు పూర్తిగా మరిచి శిథిలావస్థకు చేర్చారని ఆనాటి చరిత్ర కలిగిన ఆలయాలను, ప్రజలను కాపాడుకోవాలనే ముందు చూపు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. నేడు వందల ఏండ్ల చరిత్ర కలిగిన ఆలయాన్ని కాపాడుకోవడానికి అలాగే భావి తరాలకు గోవిందరాజుల గుట్ట స్వామి వారి ప్రత్యేకత తెలియాలనే దృఢ సంకల్పంతో ఆలయ అభివృద్ధికై కార్పొరేటర్ చింతాకుల అనిల్, సునీల్‌తో కలిసి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గోవిందరాజులస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా వైభవోపేతంగా నిర్వహించాలని 34 లక్షల రూపాయలు దేవాలయ విద్యుత్ లైటింగ్ అలంకరణకు కేటాయించి దేవాలయ అభివృద్ధికి, బ్రహ్మోత్సవాలకు కలెక్టర్‌తో మాట్లాడి మరిన్ని నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. నేడు జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు కావాల్సిన సకల సదుపాయాలను కళాకారుల బృందాలను ఏర్పాటు చేస్తూ నిన్న ప్రభబండ్లను ప్రారంభించి రథోత్సవానికి గొప్పగా ఏర్పాట్లు చేసిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కార్పొరేటర్ అనిల్, సునీల్, ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాసస్వామి, గోశాల వ్యవస్థాపకులు లక్ష్మణ స్వామి, ఆలయ అభివృద్ధి కమిటీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఎంతో చరిత్ర కలిగిన గోవిందరాజుల గుట్ట ఆలయ అభివృద్ధికై ప్రత్యేక నిధులు కేటాయించి ముఖ్యంగా గుట్టపైకి వెళ్లడానికి లిఫ్ట్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే నరేందర్ తెలపడం గోవిందరాజుల స్వామి వారి భక్తులు, ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బండ ప్రకాష్, నగర మేయర్ గుండు సుధారాణి, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గంటల వ్యవధిలోనే భార్యాభర్తల ఆత్మహత్య

**భార్య మృతితో మనోవేదనకు గురైన ఎస్ఐ**

**సర్వీస్‌రివాల్వర్‌తో కాల్చుకుని ఎస్ఐ కాసర్ల శ్రీనివాస్ మృతి**

**జనగామ జిల్లాకేంద్రంలో నెలకొన్న విషాదం**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లాకేంద్రంలో గంటల వ్యవధిలోనే భార్యాభర్తలు ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడడంతో పట్టణంలో విషాదం నెలకొంది. సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. జనగామ పట్టణంలో గత కొన్నేళ్లుగా ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న కాసర్ల శ్రీనివాస్(52) అతని భార్యస్వరూపతో కలిసి జనగామ పట్టణంలోని వెంకన్నకుంటలో నివాసం ఉంటున్నారు. కాగా, బుధవారం రాత్రి భార్యభర్తల మధ్య గొడవపడినట్లు స్థానికులు తెలిపారన్నారు. దీంతో గురువారం ఉదయం ఎస్ఐ శ్రీనివాస్ భార్య స్వరూప (45) బాత్‌రూమ్‌లోని కిటికికి చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడగా, ఈసంఘటనను నిద్రనుంచి లేచి బాత్‌రూమ్‌కు వెళ్లిన శ్రీనివాస్‌కు భార్య ఆత్మహత్యకు పాల్పడి ఉండడం చూసి రోధిస్తుండడంతో విషయం తెలుసుకున్న స్నేహితులు, బంధువులు ఇంటికి వచ్చి శ్రీనివాస్‌ను పరామర్శించారు. అనంతరం ఎస్ఐ నివాసానికి ఏసీపీ దేవేందర్‌రెడ్డి, పట్టణ ఇన్‌చార్జి సీఐ నాగబాబు చేరుకుని పరిశీలించారు. భార్య మృతికి గల కారణాలను ఎస్ఐ శ్రీనివాస్‌ను ఉన్నతాధికారులు అడిగి తెలుసుకున్నారు. అప్పటివరకు బెడ్‌రూమ్‌లో ఉన్న ఎస్ఐ శ్రీనివాస్ బాత్‌రూంకి అని చెప్పి లోపలికి వెళ్లి ఒక్కసారిగా తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కాల్పుల శబ్దం విని అప్పటికే ఇంట్లో ఉన్న ఏసీపీ, సీఐ బాత్‌రూమ్‌కి వెళ్లిచూడగా ఎస్ఐ శ్రీనివాస్ కుప్పకూలి ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని డీసీపీ పి.సీతారాం పరిశీలించి అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్ఐ దంపతుల ఆత్మహత్య దురదృష్టకరమైన విషయమన్నారు. ఎస్ఐ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, వారు ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నారని తెలిపారు. జనగామలో ఎస్ఐ దంపతులు మాత్రమే నివాసం ఉంటున్నారన్నారు. బుధవారం రాత్రి శ్రీనివాస్, స్వరూపల మధ్య కుటుంబ, ఆర్థికసంబంధిత విషయాలపై గొడవ జరిగిందని తెలిపారు. ఎస్ఐ దంపతుల ఆత్మహత్యపై పూర్తిస్థాయిలో విచారణ జరిగాక మిగిలిన విషయాలు వెల్లడిస్తామని డీసీపీ తెలిపారు. అనంతరం ఎస్ఐ దంపతుల మృతదేహాలను జనగామ జిల్లా ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం వారి స్వస్థలమైన గోదావరిఖనిలోని పెద్దపల్లికి తరలించారు.

**ఎస్ఐ శ్రీనివాస్ భౌతికకాయానికి నివాళులర్పించిన వరంగల్ సీపీ..:**

భార్య చనిపోయిందనే మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడిన జనగామ ఎస్ఐ కాసర్ల శ్రీనివాస్‌తోపాటు అతని భార్య భౌతికకాయాలను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి.రంగనాథ్ సందర్శించారు. ఈసందర్భంగా పోలీస్ కమిషనర్ మృతిచెందిన ఎస్ఐ శ్రీనివాస్ దంపతుల భౌతికకాయాలపై పూలమాలలు వుంచి నివాళులర్పించారు. అనంతరం ఎస్ఐ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మరణించిన ఎస్ఐ శ్రీనివాస్ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎస్ఐ శ్రీనివాస్ దంపతులకు నివాళులర్పించిన వారిలో వెస్ట్‌జోన్ డీసీపీ పీ.సీతారాం, ట్రైనీ అంకిత్‌కుమార్ శంక్వర్, జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి, పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధి శోభన్‌తోపాటు ఇతరపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ముగిసిన శతచండీయాగం

**పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖ వ్యాపారవేత్తలు**

ప్రభాతవార్త–పోచమ్మమైదాన్:

గ్రేటర్ వరంగల్ జిల్లాకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సేవా తత్పరుడు, కాసం మాంగల్య షాపింగ్ మాల్స్ అధినేత అయిన కాసం నమశ్శివాయ, వారి కుటుంబం సంయుక్తంగా హంటర్ రోడ్డు సిఎస్ఆర్ గార్డెన్స్ పక్కన గల మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహించిన శతచండీయాగంలో భాగంగా బుధవారం చివరి రోజు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలను నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమం అంతరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ఆ లక్ష్మీదేవి కటాక్షం, పార్వతీ పరమేశ్వరులు ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలపై ఉండాలని, మూడు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమాలకు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, అలాగే రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవార్ల దర్శనం చేసుకొని ఆశీర్వాదం పొందాలని కాసం నమఃశివాయ తెలిపారు. అనంతరం గౌరవ ప్రదంగా వేద పండితులకు పూలమాలలు వేసి దక్షణ తాంబూలాలలో సత్కరించి కాసం నమఃశివాయ సకుటుంబ సపరివార సమేతంగా ఆశీర్వచనాలు పొందారు. ఈ సందర్భంగా కాసం నమఃశివాయ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా నిర్వహించుటకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

*నేలకొండపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:*

అజయ్‌తండా గ్రామం వద్ద గురువారం రాత్రి గేదెను ఆటో డీకొట్టి పల్టీకొట్టడంతో ఒకరు మృతి చెందారు. మరి ఒకరికి తీవ్రంగా గాయాలైనట్లు తెల్సింది. నేలకొండపల్లి గ్రామంకు చెందిన కొందరు ఆటోలో గురువారం ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు లోని తిరుపతమ్మతల్లి అమ్మవారిని దర్శించుకుని తిరిగి నేలకొండపలి ్లకి వస్తుండగా మార్గమధ్యంలో ఈ ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు చెప్పారు. మృతుడు నేలకొండపల్లి గ్రామంకు చెందిన కోటయ్య (70)గా గ్రామస్తులు గుర్తించారు. ఈ ప్రమాదంలో మరొకరికి తీవ్రంగా గాయాలైనట్లు వారు చెప్పారు.



గాయపడిన వ్యక్తిని వైద్యం నిమిత్తం అంబులెన్స్ వాహనంలో నేలకొండపల్లికి ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించి వైద్య చికిత్సలు చేస్తున్నారు.

# అగ్నిప్రమాదంలో నాలుగు పూరిండ్లు దగ్ధం

### -సుమారు రూ.5లక్షల ఆస్తినష్టం

*దుమ్ముగూడెం, ప్రభాత వార్త :*

దుమ్ముగూడెం మండలం పరిధిలోని డీ.కొత్తగూడెం గ్రామంలో గురువారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంబవించి నాలుగు పూరిండ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. అగ్నిప్రమాదంలో సుమారు రూ. 5లక్షల ఆస్తినష్టం సంబవించింది. డీ.కొత్తగూడెం గ్రామానికి చెందిన కారం మంగరాజు, కారం నాగమ్మ, కారం లక్ష్మీపతి, కారం వెంకటేశ్వర్లులకు చెందిన పూరిండ్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. వ్యవసాయ పనుల నిమిత్తం అందరూ పొలాల్లో ఉండగా గురువారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఈ అగ్నిప్రమాదం సంబవించింది. స్థానికులు అగ్ని ప్రమాద విషయమై భద్రాచలం అగ్నిమాపక



కేంద్రానికి సమాచారం అందివ్వగా అగ్నిమాపక శకటం బీ.కొత్తగూడెం గ్రామం వచ్చి మంటలను అదుపు చేసింది. మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా అదుపు చేశారు. ఈ అగ్నిప్రమాద సంఘటనకు తెలుసుకున్న దుమ్ముగూడెం ఆర్.ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్యలు సంఘటన స్థలానికి వెళ్ళి క్షతగాత్రులను పరామర్శించారు. పంచినామా నిర్వహించిన అనంతరం ప్రభుత్వం నుండి వచ్చే సహాయాన్ని త్వరిత గతిన అందేలా చర్యలు



చేపడతామని వారు బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు. అగ్నిప్రమాదం సంబవించిందనే సమాచారంతో స్థానిక సర్పంచ్ తెల్లం రామకృష్ణ, ఎంపీటీసీ సోడె తిరుపతిరావులు సంఘటన స్థలానికి వెళ్ళి పరిశీలించి క్షతగాత్రులకు ధైర్యం చెప్పారు.

# ఎస్సీ,ఎస్టీ నియోజకవర్గాలపై కాంగ్రెస్ దృష్టి



### -బెల్లయ్యనాయక్‌కు బాధ్యతలు అప్పగించిన అదిష్టానం-సంబరాలల్లో పార్టీ శ్రేణులు

*మహబూబాబాద్, ఏప్రిల్06, ప్రభాతవార్త*

ఈసారి ఎలాగైనా రాష్ట్రంలో అధికారంలోకి రావాలని కాంగ్రెస్‌పార్టీ అధినాయకత్వం ఆ దిశగా అడుగులు వేస్తుంది. ఈ క్రమంలోనే ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగాఉన్న ఎస్సీ,ఎస్టీ అసెంబ్లీ నియో జక వర్గాలపై ఏఐసిసి ప్రత్యేక దృష్టిసారించిన తరుణంలో ఆనియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితులు, సంక్షేమ పథకాలు, పలు అంశాలపై అధ్యయనం చేపట్టాలనే లక్ష్యంతో గత రెండు రోజుల క్రితం కాంగ్రెస్‌పార్టీ జాతీయ ఆదివాసీ వైస్‌చైర్మన్ తేజోవత్ బెల్లయ్యనాయక్‌ను ఎస్సీ,ఎస్టీ నియోజకవర్గాల రాష్ట్ర ఇంచార్జ్‌గా బాధ్యలు అప్పగించింది. దీంతో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా త్వరలో కర్ణాటక రాష్ట్రంలో జరిగే శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఎస్సీ,ఎస్టీ నియోజకవర్గాల్లో పర్యటించి వారిలో చైతన్యాన్ని పెంపొందించి పార్టీని బలోపేతం చేసేవిధంగా బాధ్యతలు కాంగ్రెస్ పార్టీ బెల్లయ్యనాయక్‌కు అప్పగించారు. అయితే బెల్లయ్యనాయక్‌కు ఉన్న ఆలోచనలకు తగ్గట్టుగా పార్టీ పదవులు దక్కుతున్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**అధిష్టానానికి కృతజ్ఞతలు: బెల్లయ్యనాయక్**

తనకు బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లి ఖార్జున్ ఖర్గే ఆదివాసి కాంగ్రెస్‌పార్టీ జాతీయ చైర్మన్ శివాజి రావ్‌మోగే, రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తోపాటు ఇతర పార్టీ పెద్ద లకు కృతజ్ఞ తలు తెలి పారు. కాగా ఈ ప్రకటనతో టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వెంకట్‌నాయక్, పట్టణ ఓబిసి అధ్యక్షులు లింగాల వీరభద్రంల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.

## మంగలంపల్లి కన్నాకు దళితరత్న అవార్డు

*మహబూబాబాద్, ఏప్రిల్06, ప్రభాతవార్త*

మహబూబాబాద్‌కు చెందిన మంగలంపల్లి కన్నాను దళితరత్న అవార్డు వరించింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో అందించిన విశిష్టసేవలను గుర్తించి, అనేకమంది మహనీయుల విగ్రహాలను చెక్కడం, కవులు, కళాకారుల విగ్రహాలను చెక్కి వాటికి వన్నెతెచ్చిన కన్నాకు రాష్ట్రప్రభుత్వం అవార్డును అందజేసింది. హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో డాక్టర్ బాబూ జగ్జివన్‌రాం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ బుధవారం రాత్రి నిర్వహించిన ఉత్సవాల్లో ఎస్సీ అభివృద్ధిశాఖ కమీషనర్ యెగితరాణ చేతులమీదుగా కన్నాకు దళిత అవార్డును అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ వర్కింగ్ ప్రసిడెంట్ మేడి పాపయ్య, వర్కింగ్ చైర్మన్ బెంగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనేక రకాల అందమైన శిల్పాలను చెక్కిన కన్నాకు దళితరత్న అవార్డు దక్కడం





పట్ల మానుకోట జిల్లావాసులు, దళిత, ప్రజాసంఘాల నాయకులు, స్నేహితులు హర్షం వ్యక్తంచేశారు

## డోర్నకల్‌లో ఘనంగా హనుమాన్ జయంతి

*డోర్నకల్, ఏప్రిల్06, ప్రభాతవార్త*

మండలంలోని పలు ఆలయాలతోపాటు మండలకేంద్రంలోని హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీలకతీతంగా భక్తులందరు పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ కేంద్రంలో హనుమాన్ జెండాలను చేతబూని భారీ ర్యాలి నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



## నేరాలు-దారుణాలు



## సీపీఎం నాయకుడు అప్పారావుకు నివాళులు



*బోనకల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :*

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో సీపీఎం సీనియర్ నాయకుడు గరిమీడి అప్పారావు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారితో పాటు జిల్లా నాయకులు చింతల చెరువు కోటేశ్వరరావు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం సీపీఎం సీనియర్ నాయకలు మాజీ జడ్పీటీసీ సర్పంచ్ సొసైటీ చైర్మన్ చింతల చెరువు కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ జడ్పీటీసీ కెవిపీఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీనివాసరావు, సీపీఎం పార్టీ గ్రామ కార్యదర్శి గుద్దూరి వెంకటనర్సయ్య, కిలారి శ్రీనివాసరావు వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి





*అశ్వాపురం,ఏప్రిల్06,ప్రభాతవార్త.*

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన గురువారం సాయంత్రం మండలకేంద్రంలో జరిగింది.ప్రత్యక్ష సాక్షులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సీతారామపురం గ్రామానికిచెందిన పగిళ్ళ సత్తిరెడ్డి(65)వ ంండలకేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందు రోడ్డు దాటుతుండగా మోటార్‌సైకిల్ వేగంగా ఢీకొనడంతో అతడికి బలమైన గాయాలయ్యాయి.మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యంకోసం ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యలో ఏన్కూరు వద్ద మృతిచెందినట్లు తెలిపారు.

## గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరికి జైలుశిక్ష

*కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 6 - ప్రభాతవార్త:*

గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరికి జైలుశిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా జడ్జి ఎం.శ్యాంశ్రీ తీర్పు చెప్పారు. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్‌కు చెందిన లక్ష్మీ, అప్పలనాయుడు, కడలి రమేష్, సంగారెడ్డికి చెందిన కమల్‌జాదవ్‌లు తెల్లని స్విఫ్ట్ కారులో ఒరిస్సా నుంచి గంజాయి ప్యాకెట్లు తెస్తూ భద్రాచలం పోలీసులకు దొరికిపోయారు. వారి వద్ద నుంచి 214.950 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.32,24,250 ఉంటుందని పోలీసులు తెలిపారు. దీంతో ముగ్గురిపై కోర్టులో సబ్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు రిపోర్టు ఇవ్వగా అప్పటి సీఐ వినోద్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో వారికి జైలు శిక్ష విధిస్తూ న్యాయూర్తి తీర్పు చెప్పారు. ఏపీపీ కుమ్మరి రామారావు ప్రాసిక్యూషన్ నిర్వహించారు. లైజన్ ఆఫీసర్ హరిగోపాల్, భద్రాచలం కోర్టు డ్యూటీ ఏఎస్సై శశిధర్ సహకరించారు.

## ఎస్ఐ ఇద్రిస్ అలికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

*ఆలేరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:*

ఆలేరు పట్టణ కేంద్రంలో ఆలేరు ఎస్ఐ ఇద్రిస్ అలీ జన్మదినం సందర్భంగా గురువారం రోజున ఆలేరు ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేంద్ర చారి ఆధ్వర్యంలో ఎస్ఐ ఇద్రిస్ అలీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉపేంద్ర చారి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆశీస్సులు ఎల్లవేలలా ఉండాలని, ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

# చర్లలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

చర్ల ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చర్ల మండల పరిధిలోని పలు బూత్‌లలో మండల, బూత్ కమిటీల ఆధ్వర్యంలో బీజేపీ జెండాను ఆవిష్కరించిన అనంతరం స్వీట్స్ పంచడం జరిగినది. అనంతరం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జనసంఘ్ నాటి నుండి భారతీయ జనతా పార్టీ వరకు పార్టీకి సేవలు అందించిన సీనియర్ నాయకులు చింతా కన్నయ్యను నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సంతపురి సురేష్, సీనియర్ నాయకులు సాధం లోకనాథం, శ్రీధర రామచంద్రయ్య, మండల అధ్యకులు నక్క కన్నారావు, ఉపాధ్యకులు ముత్తారం రత్తయ్య,



ప్రధాన కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, కార్యదర్శి కొండేటి చంద్రశేఖర్, ఆలం సమ్మయ్య, ఎడవల్లి శేషగిరిరావు, చిడం గోపి, బోడిశ సోమరాజు, బూత్ అధ్యక్షులు చింతూరి వినోద్‌కుమార్, ముత్తారం శ్రీనివాసచారి, సంతపురి రఘు వంశీ, పూసం సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంత వేలం ఖరారు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ నందు గురువారం జరిగిన సంత, షాపింగ్ కాంప్లెక్స్‌ల బహిరంగ వేలంపాటలో బూర్గంపహాడ్ మండలం, సారపాక వాస్తవ్యులు జక్కం శ్రీనివాసరావు రూ.1,54,800లకు పాట కైవసం చేసుకున్నారు. షాపింగ్ కాంప్లెక్స్‌లో షాప్ నెంబర్ 1 మాజేటి లావణ్య రూ.90324లకు, షాప్ నెంబర్ 2 మాజేటి రామకృష్ణ రూ.1,04,928లకు, షాప్ నెంబర్ 4 రూ.97,728లకు, షాప్ నెంబర్ 5 రూ.90,324లకు భజన మల్లయ్య బహిరంగ వేలం పాటలో పాల్గొని ఆ షాపులను కైవసం చేసుకున్నారని సర్పంచ్ తెలిపారు.

## తులసమ్మ అమ్మవారి జాతర వాల్ పోస్టర్‌లు ఆవిష్కరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




దుమ్ముగూడెం మండల పరిధిలోని లచ్చిగూడెం గ్రామంలో ఉన్న శ్రీతులసమ్మ అమ్మవారి జాతర మహోత్సవ వాల్‌పోస్టర్‌లను భద్రాచలంలోని సురక్ష మల్టీ స్పెషాలిటీ హస్పిటల్స్ డైరెక్టర్స్ డా.అక్కినేని లోకేష్, డాక్టర్ సూపరనేని శ్రీక్రాంతిలు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతర నిర్వహకులు మాట్లాడుతూ .. 14 నుండి 16 తేదీ వరకు జరిగే శ్రీతులసమ్మ అమ్మవారి జాతరలో అదిక సంఖ్యలో భక్తులు పాల్గొని జాతరను విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు. జాతర వాల్‌పోస్టర్‌ల ముద్రణకు ఆర్థిక సహాయం అందించిన సురక్ష యాజమాన్యానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. పూజారి చిరంజీవి కొప్పుల మురళి, పలువురు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఎస్సీ సర్టిఫికేట్లు రద్దు చేయాలి

### -తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించిన రేగుబల్లి గ్రామస్తులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



బీసీసీలుగా ఉన్న క్రిష్టియన్‌లు నకిలీ ఎస్సీ సర్టిఫికేట్లు పొంది దళితులకు అందాల్సిన రిజర్వేషన్‌లు, ఫలాలను దర్జాగా అనుభవిస్తున్నారని క్రిష్టియన్‌లుగా చలామణిలో ఉన్న వారికి ఇచ్చిన ఎస్సీ సర్టిఫికేట్లు రద్దు చేయాలంటూ మండల పరిధిలోని రేగుబల్లి గ్రామస్తులు గురువారం దుమ్ముగూడెం మండల తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్యలకు వినతిపత్రాన్ని సమర్పించారు. మత మార్పిడి చేసే వాళ్లను ప్రభుత్వం అరికట్టాలని రేగుబల్లి గ్రామంలో దళితులు, క్రిష్టియన్‌లు ఎంత మంది ఉన్నారో అధికారులు తేల్చాలని, క్రిష్టియన్‌లుగా చలామణి అవుతున్న వారికి ఇచ్చిన ఎస్సీ సర్టిఫికేట్లు రద్దు చేయాలని కోరుతున్నారు. ఆ గ్రామస్తులు టి.ముత్యాలు, కే.బాబురావు, కే.జయరాజు, వి.వెంకటేశ్వర్లు, కే.జోగారావు, కే.ప్రవీణ్, ఎం.రఘు, జీ.హరీష్, జీ.కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఉపాధ్యాయుడుకు శ్రీనుకు డాక్టరేట్ ప్రధానం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త: ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం జంతు శాస్త్ర ఒప్పంద అధ్యాపకుడిగా పనిచేస్తున్న అంగడాల శ్రీనుకు ఉస్మానియా యూనివర్సిటీ జంతు శాస్త్రం నందు డాక్టర్ రేటు ప్రధానం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కాలేజ్ జంతు శాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ జి.మారుతీరామ్ పర్యవేక్షణలో స్టడీస్ ఆన్ ది సీజనల్ రెస్పాన్స్ ఆఫ్ టు బై ఓల్టెన్ హైబ్రిడ్ వెరైటీస్ ఆఫ్ మల్బరీ సిల్క్ వామ్ బాంబిక్స్ మోరి ఎల్ విత్ కంపారిటివ్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ సెల్ఫ్ రేరింగ్ వీఎస్ సూట్ రేటింగ్ ఇన్ ఖమ్మం డిస్ట్రిక్ అనే అంశంపై సిద్ధాంత వ్యాసం సమర్పించగా .. ఈ వ్యాసంకు యూనివర్సిటీ పీహెచ్‌డీ అవార్డు ప్రకటించడం జరిగిందని శ్రీను తెలియజేశారు.

## భద్రాద్రి రామాలయం ఆధ్వర్యంలో జరిగే నిత్యాన్నదానానికి విరాళం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే నిత్యాన్నదానానికి హైదరాబాద్ కొత్తపేటకు చెందిన పులపాని సుగుణ, మేఘనాథ్‌రెడ్డిలు రూ.1,00,000ల విరాళాన్ని దేవస్థాన అదికారులకు సమర్పించారు. గురువారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వీరు దర్శనానంతరం ఈ విరాళాన్ని దేవస్థాన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేద పండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## కొత్తకులాలను ఎస్టీ జాబితాలో కలపడాన్ని మానుకోవాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : గిరిజనేతరులుగా ఉన్న కొత్త కులాలను ఎస్టీ జాబితాతో కలపడాన్ని తెలంగాణ ప్రభుత్వం విరమించుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పూనెం శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలం పరిధిలోని సింగవరం గ్రామంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నూపా సీతయ్య అధ్యక్షతన గురువారం ఒక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గిరిజనేతర కులాలైన బోయ, వాల్మీకి, బెంతు కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన అసెంబ్లీ తీర్మాణాన్ని రద్దు చేయాలని, ఇప్పటికే లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చి ఆదివాసీలకు తీరని అన్యాయం చేశారని ఆయన బుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు, జిల్లా అధ్యక్షుడు తెల్లం నర్సింహారావు, డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర, పీ.వెంకటేష్, వాగే వెంకటేష్, మల్లేశ్వరరావు, కణితి భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న బీజేపీని తరిమికొట్టాలి: సిపిఎం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త: స్వార్ధ రాజకీయాల కోసం 10వ తరగతి పేపర్ లీకేజీ చేసి విద్యార్థుల జీవితాలతో చలగాటలాడుతున్న బీజేపీని రాష్ట్రంలో, దేశంలో లేకుండా తరిమికొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి.నర్సారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం చంద్రరావు భవనంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పేపర్ లీకేజీకి పాల్పడ్డారని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి రావడానికి ఎంతటి నీచ రాజకీయాల కైనా బరితెగిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య పద్దతిలో నెలకొన్న ప్రభుత్వాలను కూల్చడంతోపాటు ఈడీ దాడులు, సిబిఐ దాడులు చేయించటం వంటి నీచ రాజకీయాలు చేసే బీజేపీ ఇప్పుడు విద్యార్థులతో కూడా ఆటలాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ విద్యార్థుల జీవితాలను నాశనం చేయాలని చూస్తూ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా ఆయన హితవుపలికారు. ఈసమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు మర్లపాటి రేణుక, సున్నం గంగా, నాయకులు సోయం జోగారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి మారుపేరు చేయూత ట్రస్ట్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: మండల పరిధిలోని సోంపల్లి పంచాయతీ బుడ్డగూడెం గ్రామంకు చెందిన మీడియం నాగేశ్వరరావు అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ 50కేజీల బియ్యం, రూ.3వేలు నగదు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. కష్టాల్లో ఎవరైనా ఉంటే మేమున్నామంటూ ముందుకు వస్తూ పలువురికి ఆర్థిక సాయం అందిస్తూ మానవత్వానికి అర్థం పడుతూ ముందుకు సాగుతున్న చేయూత ట్రస్ట్ సేవలను పలువురు కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. విద్య, వైద్య అనే రెండు రంగాలలో ఆర్థిక పరిస్థితులు బట్టి అలాంటి కుటుంబాలుపైకి తీసుకురావడం కోసం తమ వంతు సహాయం అందించడానికి చేయూత ట్రస్ట్ లక్ష్యం నఅఱ అన్నారు. రానున్న రోజుల్లో ట్రస్ట్ సేవలు ఇతర మండలాల్లో కూడా విస్తరింపే లాగా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా చేయూత్ బ్లడ్ డోనర్స్ క్లబ్ నుండి చాలామందికి రక్తం అందించి బాధిత కుటుంబంలో ధైర్యం నింపుతున్నామన్నారు. సోంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు, ట్రస్ట్ సభ్యులు జక్కిరెడ్డి మల్లారెడ్డి, కైపు చిన్నగిరెడ్డి, కామిరెడ్డి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం కార్యకర్త రాంబాబు మృతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త: భద్రాచలం పట్టణం సిపిఎం పార్టీలో చురుకైన కార్యకర్తగా, కళాకారునిగా పనిచేసిన కామ్రేడ్ ఎజ్జి రాంబాబు గురువారం హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన సుందరయ్య పాట అత్యద్భుతంగా పాడి ప్రజలను మెప్పించేవారని కామ్రేడ్ బండారు చంద్రరావు కాలం నుండి ఆయన పార్టీలో పనిచేశారని రాంబాబు హైదరాబాదులో తమ పిల్లల వద్ద ఉంటూ గురువారం మృతి చెందారని సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ కమిటీ పేర్కొంటూ వారికి విప్లవ జోహార్లు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరుస్తూ పార్టీ పట్టణ కార్యదర్శి గద్దం స్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా అంకమ్మ లక్ష్మమ్మ తిరునాళ్ళ మహోత్సవం

ఎర్రుపాలెం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : ఇనగాలి గ్రామంలో గత 4రోజులుగా జరుగుతున్న తిరునాళ్ళ సందర్భంగా జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ప్రథమ ద్వితీయ బహుమతులు మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో ప్రతజమ ద్వితీయ బహుమతులుగా రూ. లక్ష నగదు అందజేశారు. శ్రీనన్న పిలుపు మేరకు శ్రీనన్న ప్రతినిధులుగా డా॥కోటా రాంబాబు, డీసీసీబీ డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, జడ్పీటీసీ శీలం కవిత, గూడూరు రమణారెడ్డి, శీలం వెంకటరామిరెడ్డి గెలుపొందిన విజేతలకు పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డి తరుపున బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డా॥ కోట రాంబాబు మాట్లాడుతూ.... గ్రామంలో జరుగుతున్న జాతర సందర్భంగా నిర్వహించిన పోటీలకు ఇంతటి సహాయం అందించిన



నాయకులు పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డికి అంకమ్మ మహాలక్ష్మమ్మ అమ్మవార్లు వారికి దీవెనలు ఉండాలని, తిరునాళ్ళకు వేలాదిగా తరలివచ్చిన భక్తులకి శుభాకాంక్షలు తెలియజేస్తూ పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డికి మన అందరం తోడుగా ఉండాలని కోరారు. ఈ తిరుణాల మహోత్సవంలో రామన్నపాలెం గ్రామం నుండి భారీ ట్రాక్టర్ల ర్యాలీతో పొంగిలేటి యువసేన ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో నిర్వహించినటువంటి ర్యాలీ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యరమల వెంకటరెడ్డి, సర్పంచ్ కొత్తపల్లి విజయభాస్కర్, పెద్ద నాగిరెడ్డి, వెన్నపూస కృష్ణారెడ్డి, యరమల రమణారెడ్డి, తల్లపురెడ్డి రత్నాలరెడ్డి, తల్లపురెడ్డి నర్సి రెడ్డి, మండలంలో అన్ని గ్రామాల నుండి వేలసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో అంకమ్మ మహాలక్ష్మమ్మ మద్దిరావమ్మ జాతర

తల్లాడ, ఏప్రిల్ 06, ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్నారుగూడెంలో అంకమ్మ మహాలక్ష్మమ్మ మద్దిరావమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ జాతర సందర్భంగా గురువారం అమ్మవార్లను ఊరేగించారు. ఈ ఊరేగింపులో మండలం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దొడ్డా శ్రీనివాసరావు, పూజారి సుబ్రహ్మణేశ్వర శర్మ, దొడ్డ చిన్న శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, దుగ్గినేని సత్యనారాయణ, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, దిరిశాల శ్రీనివాసరావు, రాయపాటి నరసింహారావు, తాళ్ళూరి బుల్లిరాములు, కొమరాజు శ్రీనివాసరావు, పావురాల కిట్టయ్య, షేక్ హుస్సేన్, బేగ్, లాల్



బేగ్, నాగుల్‌మీరా, జాని, అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## మంటలు మండించిన పోలీస్‌లు



తల్లాడ, ఏప్రిల్ 06, ప్రభాతవార్త

పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో తల్లాడలోనే పేపర్ లీక్ అయిందా అనే చందంగా తల్లాడ పోలీస్‌లు గురువారం విధి నిర్వహణలో మంటలు మండించారు. రెండు రోజుల క్రితం ఎక్కడో హిందీ పేపర్ లీక్ కాగా దానికి పర్యవసానంగా తల్లాడలో వైరా ఏసిపి ఎం.ఎ. రెహమాన్, వైరా సిఐ టి. సురేష్‌లు తల్లాడలోని రెండు పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. దీనికి భిన్నంగా ఎన్నడూలేని విధంగా జిరాక్స్ సెంటర్లను, నెట్ సెంటర్లను నిర్దాక్షిణంగా బంద్ చేయించి దొరికితే కాల్చేస్తామన్న వేగంగా పోలీస్ వాహనాల్లో పరీక్షా కేంద్రాలను ప్రతి పది నిమిషాలకోసారి తనిఖీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు జవహర్, వై. సుబ్బారావు, సాంబశివరావు పాల్గొన్నారు.

## మత విద్వేషాలకు తావు లేకుండా హనుమాన్ శోభయాత్ర జరుపుకోండి



తల్లాడ, ఏప్రిల్ 06, ప్రభాతవార్త

మత విద్వేషాలకు తావు లేకుండా హనుమాన్ శోభయాత్ర జరుపుకోవాలని వైరా సీఐ తాటిపాముల సురేష్ విజ్ఞప్తి చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగాహనుమాన్ శోభయాత్ర మల్లారం, తల్లాడ, రెడ్డిగూడెం గ్రామాల్లో చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ వారితో మాట్లాడుతూ ఈ నెల పండుగల సీజన్ కావడంతో పాటు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నాయని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా జరుపుకునేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ఉత్కంఠభరితంగా సాగుతున్న తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డి పోటీలు

### పోటీలను తిలకించిన మాజీ మంత్రులు



తల్లాడ, ఏప్రిల్ 06, ప్రభాతవార్త

గత మూడు రోజుల నుండి స్వయంభూ వెంకటాచలపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు రాష్ట్రాల స్థాయి పోటీలు ఉత్కంఠ భరితంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా క్రీడాకారులను మాజీ



మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సంభాని చంద్రశేఖర్, శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, జట్పిటిసి దిరిశాల ప్రమీలలు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు క్రీడాకారులను పరిచయం చేసుకుని, కొద్ది సేపు ఆటలను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర, మాజీ మంత్రులు తుమ్మల, సంభాని చంద్రశేఖర్‌లను సన్మానించారు.




## బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



బోనకల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ మహిళ శక్తి ఆశీస్సులు అండదండలు అందాయి. స్థానిక మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో అంగరంగ వైభవంగా జరిగిన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్ పాల్గొన్నారు. మధిర నియోజకవర్గంలోని 112పోలింగ్ బూత్‌లో ఉన్నత విద్యావంతులు, పోలింగ్ బూత్ అద్యక్షులు భూక్యా సైదులు భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేసి కార్యకర్తలు, నాయకులందరికి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను అందజేశారు. మహిళలు ఎక్కువ సంఖ్యలో బీజేపీ పార్టీకి ఆశీర్వాదం, అండదండలు అందించడం శుభపరిణామమని భారతీయ జనతా పార్టీ మహిళలకు సముచిత స్థానం, అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తుందని, పార్టీలో మహిళలకు మంచి గుర్తింపు పదువులు ఇస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అని, మహిళా శక్తితో రాష్ట్రంలోకి అదికారంలోకి రాబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా మండల నాయకురాలు బడ్డికొట్టు తిరుప, రమణమ్మ, సక్కుబాయి, ధనలక్ష్మీ, తిరుపతమ్మ, అరుణ, సైదమ్మ, సూర్యనాయక్, కిషోర్, రమేష్‌నాయక్, ధనుష్, ప్రసాద్, చాంది, లోక్యా, మంగమ్మ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్ర కూపన్స్‌తో తెలంగాణకి రవాణా చేస్తే చర్యలు తప్పవు

### నకిలీ పత్రాలతో ఖమ్మం తరలిస్తున్న ఇసుక లారీ సీజ్

### విలేకరుల సమావేశంలో తహాశీల్దార్ మంగీలాల్

చింతకాని, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :



అక్రమ ఇసుక రవాణాపై రెవిన్యూ అధికారులు ఉక్కుపాదం మోపి అక్రమ ఇసుక రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షజంచేది లేదని తహాశీల్దార్ మాలోత్ మంగీలాల్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం వస్తున్న ఇసుక లారీని గురువారం మండల పరిధిలోని నాగులవంచ పెట్రోల్ బంకు సమీపంలో పట్టుకొని సీజ్ చేశారు. ఈ సందర్భంలో తహాశీల్దార్ మంగీలాల్ మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్రంలో వత్సవాయి వరకు కూపన్స్ ఉన్నాయని, కానీ తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మంకు ఎటువంటి ఆధారాలు లేవని ఆయన తెలిపారు. అంతే కాకుండా 25టన్నుల వరకు రావాల్సిన ఇసుక 40టన్నుల వరకు టర్బో టైర్లతో కూడిన లారీలో ఇసుకను తరలిస్తున్నారని ఆయన తెలిపారు. ఆ ఇసుక లారీకు సంబందించిన పరిమితి వత్సవాయి వరకే ఉన్నదని తెలంగాణ ఖమ్మంకు లేదని ఆయన తెలిపారు. ఎవరైనా ఎంతటి వారైనా ఎటువంటి ఆధారాలు లేకుండా ఇసుకను రవాణా చేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## బిజేపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తల్లాడ, ఏప్రిల్ 06, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తల్లాడలో గురువారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గాదె కృష్ణారావు, గొల్లమందల నరేష్ కృష్ణ, చౌడా నాగేశ్వరరావు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కరోనా బారిన పడకుండా ప్రజలందరూ మాస్కులు ధరించాలి

**- మండల వైద్యాధికారి కనకం తనూజా**



చంద్రుగొండ, ఏప్రిల్ 6 -ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా కరోనా కేసులు వ్యాప్తి చెందుతున్న నేపద్యంలో ప్రజలందరూ ముందస్తు చర్యల్లో భాగంగా మాస్కులు ధరించాలని మండల వైద్యాధికారిణి కనకం తనూజా అన్నారు. గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె మాట్లాడుతూ... వేసవికాలంలో వచ్చిన తుఫాన్ల కారణంగా వాతావరణంలో పెను మార్పులు సంభవించాయని అన్నారు. అలాగే దేషశవ్యాప్తంగా కరోనా పాజిటీవ్‌కేసులు సంఖ్య అధికంగా నమోదు కావడంతో ప్రజలందరూ ముందస్తు చర్యల్లో భాగంగా అప్రమత్తంగా ఉంటూ ప్రతీ ఒక్కరూ మాస్కులు ధరించాలన్నారు. సామాజిక దూరం, వ్యక్తిగత పరిశుభ్రతను తప్పని సరిగా పాటించాలన్నారు. ఎవరికైనా దగ్గు, జలుబు, జ్వరం, మూడు రోజులకు మించి ఉంటే వెంటనే మండల పీహెచ్‌సీలో డాక్టర్లను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఇమాం, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, స్టాఫ్ నర్సులు శంకరమ్మ, అనితా, ఫార్మాసిస్టు లక్ష్మీ, హెచ్‌వీలు చంద్రకళ, పద్మ, ఎల్‌టీ కిరణ్‌లు పాల్గొన్నారు.

## రాయితీలు కార్పోరేట్లకు కాదు...పేదలకు ఇవ్వండి

**-పీవైఎల్, పీవోడబ్ల్యు పోస్టర్ ఆవిష్కరణ**

ములకలపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :



ములకలపల్లి మండల కేంద్రంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా పంపిణీ చేయాలని ప్రగతిశీల యువజన సంఘం, ప్రగతిశీల యువజన సంఘం పాల్వంచ డివిజన్ కార్యదర్శి కె.ఆర్కే అన్నారు. ఈ మేరకు గురువారం పోస్టర్‌ను ఆవిష్కరించి కేంద్ర ప్రభుత్వం రాయితీలు కార్పోరేట్లకు కాదు..పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రం 5 కిలోలు, రాష్ట్రం 5 కిలోలు మొత్తం 10 కిలోల సన్నబియ్యం, నిత్యావసర సరుకులైన వంటనూనె, కందిపప్పు, పెసరపప్పు, గోధుమపిండి, పంచదార, టీపొడి, ఉప్పు, కారం, పసుపు, చింతపండు, పల్లీలు, సబ్బులు ఉచితంగా పంపిణీ చేయాలని, అర్హులకు రేషన్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్ల ధర తగ్గించాలని, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. రాయితీలతో కూడిన వాటిని అందించకపోతే రానున్న రోజుల్లో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకురాలు కల్లూరి పద్మ, మండల కమిటీ సభ్యులు ఎర్రగొర్ల రామారావు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, ఒరుగంటి శ్రీను, పుష్పాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను సందర్శించిన డీఎస్పీ రెహమాన్

జూలూరుపాడు, ఏప్రిల్ 6 - ప్రభాతవార్త:



మండల కేంద్రంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను గురువారం కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ పర్యవేక్షించారు. పదో తరగతి పరీక్షలు ప్రారంభం రోజున తెలుగు పేపర్, మరుసటి రోజు హిందీ పేపర్ వాట్సాప్‌లో బయటికి రావడం లాంటి ఘటనలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పర్యవేక్షణను ఏర్పాటు చేసింది. రెవెన్యూ సిబ్బంది నిరంతర పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. డీఎస్పీ వెంట సీఐ వసంతకుమార్, ఎస్సై పోటు గణేష్, తహసీల్దార్ శారద, ఎంపీడీవో వెంకటేశ్వరరావులు ఉన్నారు.

## రాజుగౌడ్‌ను పరామర్శించిన కొత్వాల

పాల్వంచ, ఏప్రిల్ 6 - ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్ తండ్రి రాజమల్లుగౌడ్ ఇటీవల మరణించారు. సిద్దిపేట జిల్లా సిద్దిపేటలోని రాజమల్లు గౌడ్ నివాసానికి గురువారం పాల్వంచ నుంచి డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుతో పాటు జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లెల శ్రీరాంమూర్తి, నాయకులు సందు ప్రభాకర్, మురళీమోహన్ తదితరులు వెళ్లి రాజమల్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

## విశ్వంబాబు మృతి వ్యాపార రంగానికి తీరనిలోటు

కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 6 - ప్రభాతవార్త:



వ్యాపార రంగానికి తాటిపల్లి విశ్వేశ్వరరావు (విశ్వంబాబు) మృతి తీరనిలోటని, ఆయన మృతి దిగ్భ్రాంతికి గురి చేసిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాలు అన్నారు. గురువారం విశ్వంబాబు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వస్త్ర వ్యాపార రంగంలో చెరగని ముద్ర వేసుకున్నారని, కొత్తగూడెం పట్టణంలో ఆయన యాజమాన్యంలో నడుస్తున్న వస్రనత వ్యాపార సముదాయాలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే పేరు ప్రక్యాతలు పొందాయని, ఎందరో నిరుద్యోగులకు ఉపాధి కల్పించి ఆదుకోవడమే కాకుండా వ్యాపార రంగంలో యువతను ప్రోత్సహిస్తూ ఆదర్శంగా నిలిచాడని అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## రేపటి నుంచి యువశక్తి లీడర్స్ వర్క్‌షాప్

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 6 - ప్రభాతవార్త:



డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 8,9 తేదల్లో జరిగే యువశక్తి యంగ్ లీడర్స్ వర్క్‌షాప్‌ను యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ట్రస్టు కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు కోరారు. స్థానిక ప్రకాశం స్టేడియంలో డిగ్రీ కాలేజీ గ్రౌండ్, సెంట్రల్ పార్కులో యువతీ యువకులకు మార్నింగ్ వాకింగ్‌తో కలుస్తూ ప్రచారం చేశారు. ట్రస్టు ఆధ్వర్యంలో 8,9 తేదీలల్లో ఏర్పాటు చేసిన యంగ్ లీడర్స్ వర్క్‌షాప్‌లో యువత పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నేటి సమాజంలోని యువతీ యువకులు సన్మార్గంలో ఎలా ప్రయాణించాలో తెలియజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యుడు ఉజ్జీవరావు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్ర్రాలను సందర్శించిన డీఎస్పీ రెహమాన్

చంద్రుగొండ, ఏప్రిల్ 6 - ప్రభాతవార్త:



చంద్రుగొండ మండలంలో రెండు పదో తరగతి పరీక్షా కేంద్రాలను కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ , డీఈవో సోమశేఖర శర్మలు సందర్శించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ పాఠశాలల్లో జరుగుతున్న పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాస్తున్నారని ఆయన చెప్పారు. అనంతరం డీఎస్పీ పోలీసులతో మాట్లాడి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని చెప్పారు.

## చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 6 - ప్రభాతవార్త:



ఏజెన్సీ ప్రాంత చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, జీఓనంబర్ 3ని పునరుద్ధరించి స్థానిక ఏజెన్సీ ప్రాంత గిరిజనులతో అన్ని శాఖలతో ఉద్యోగ నియామకాలు, పదోన్నతులు, నియామకాలు చేపట్టాలని టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు హాళోత్ రామారావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న పాటశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, గిరిజన విద్యార్థులకు విద్యాభివృదినద కోసం పాటుపడాలని, ఏజెన్సీ ప్రాంత ఉద్యోగులకు రావాల్సిన ఎస్‌సీఏ, ఏహెచ్‌ఆర్ఏ, జీవోలను విడుదల చేసి పీఆర్‌సీ 2020కి అనుగుణంగా ఇవ్వాలన్నారు. ప్రతీనెల ఏడవ తేదీన జీతాలు ఇవ్వాలని, సమస్యలు పరిష్కారం కాని ఎడల టీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాల ద్వారా హక్కులను సాధించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిచ్చు, రాంకుమార్, బలరాం, బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 6 - ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ పార్టీ జెండాను ఎగురవేశారు. ఆవిర్భావం నుంచి నేటి వరకు అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని పార్టీ విజయాలను అపజయాలను ఎన్నో చవిచూసిందని ఆయన పేర్కొన్నారు. తొలి నాళ్లలో కేవలం ఇద్దరు పార్లమెంట్ సభ్యులతో ప్రస్థానం ప్రారంభించిన బీజేపీ ఇప్పుడు గొప్ప స్థానంలో నిలిచిందని అఆన్నరు. మోడీ నాయకత్వంలో మూడోసారి కూడా అధికారంలోకి రావడం తధ్యమన్నారు. అనంతరం వాల్‌రైటింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో గుత్తా వెంకటకృష్ణారావు, యడ్లపల్లి శ్రీనివాస్‌కుమార్, ఆకుల నాగేశ్వరరావుగౌడ్, కోనేరు నాగేశ్వరరావు, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, టి.నరేంద్రబాబు, రవిగౌడ్, పైడిపాటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రం వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడదాం

**- దేశసంపదను దోచిపెడుతున్న కేంద్రంపై సమరం సాగిద్దాం**

**- ప్రజాపోరు యాత్రలకు దండుగా కదలాలి**

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని పిలుపు**




*చుంచుపల్లి, ఏప్రిల్ 6 - ప్రభాతవార్త:*
ప్రజల సంక్షేమాన్ని విస్మరించి కార్పోరేట్లకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరి, వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగట్టి వచ్చే ఎన్నికల్లో తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు ప్రజలను సంసిద్ధులను చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చుంచుపల్లి మండలంలోని శ్రీరామా ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల విస్తృత జనరల్ బాడీ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరూ మాట్లాడారు. ఆకాశన్నంటుతున్న ధరల భారంతో సామాన్యుడి బ్రతుకు భారంగా మారిందని, వంట గ్యాస్, ఇంధన ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు పేదల బ్రుతకులను చిన్నాభిన్నం చేస్తున్నాయని అన్నారు. ధరలను నియంత్రించడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర నోచుకోవడం లేదని, కార్మికుల హక్కులు కాలయారబడుతున్నాయని, పేదల కోసం సాధించుకున్న ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీని అమలు చేయకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను విధ్వంసం చేస్తూ నిరుద్యోగ సమస్యను పెంచి పోశిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సమైక్యత, సమగ్రతకు భంగం కలిగిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు కట్టబెడుతూ దేశాన్ని దివాలా తీయిస్తున్న బీజేపీని గద్దె దించేందుకు వామపక్ష, ప్రగతిశీల లౌకిక, ప్రజాస్వామిక శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. సాబీర్‌పాషా మాట్లాడుతూ... బీజేపీ కో హటావో... దేశ్‌కో బచావో నినాదంతో జిల్లాలో చేపట్టనున్న ఇంటింటికీ సీపీఐ, ప్రజా పోరు యాత్రకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని అన్నారు. తొలిదఫా యాత్రలను ఈ నెల 14 నుంచి చర్లలో ప్రారంభం అవుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ మతతత్వ చర్యలు, ప్రభుత్వ రంగ సంస్థ పరిరక్షణ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బందెల నర్సయ్య, గుత్తుల సత్య నారాయణ, దుర్గారాసి వెంకటేశ్వర్లు, వై.శ్రీనివాస్‌రెడ్డి, చంద్రగిరి శ్రీనివాస్‌రావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.




## సీఈఆర్ క్లబ్ గిఫ్టులు పంపిణీ

*కొత్తగూడెం, ఏప్రిల్ 6 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆర్‌సీహెచ్‌పీ, ఏరియా స్టోర్స్‌లో కార్పోరేట్ ఏరియా సీఈఆర్ క్లబ్ గిఫ్టులను సీఈఆర్ క్లబ్ డైరెక్టర్ల నేతృత్వంలో హెచ్‌వోడీ వెంకటేశ్వర్లు, ప్రకాష్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌ల చేతుల మీదుగా గిఫ్టులను అందించారు. ఉద్యోగుల ప్రతీ నెలా సీఈఆర్ క్లబ్‌కు సంబంధించి నాలుగు రూపాయలు కట్ అవుతాయని, వాటికి సంబంధించిన గిఫ్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీహెచ్‌పీ ఇంజనీర్లు విశ్వేశ్వరరావు, శ్రీనివాస్, పిట్ సెక్రటరీలు గౌస్, నటరాజ్, చెరిపల్లి నాగరాజు, సెంట్రల్ కమిటీ మెంబర్ విప్లవ్, కేశవ్‌రెడ్డి, చంద్రయ్య, శ్రీనివాస్, మదనయ్య, వెంకటేశ్వర్లు, మల్లయ్య, జన్నయ్య, తులసీరాంలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కోలాటంలో పాల్వంచకు 3వ స్థానం

*పాల్వంచ, ఏప్రిల్ 6 - ప్రభాతవార్త:*



జిల్లాలోని అన్నపురెడ్డిపల్లి గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ అంకమ్మతల్లి తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా ఆలయ ధర్మకర్త మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కోలాటం పోటీల్లో పాల్వంచ శ్రీలక్ష్మీ బృందం వారికి 3వ బహుమతి లభించింద.ఇ హైదరాబాద్ రవీంద్రభారతి తెలంగాణ భాష సంస్కృతిక వారి పర్యవేక్షణలో జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈపోటీల్లో రాష్ట్రం నలుమూలల నుంచి 35 బృందాలు పాల్గొని తమ కోలాట ప్రదర్శన ఇచ్చాయి. పాల్వంచ శ్రీ లక్ష్మీ బృందం ఆత్మలింగేశ్వర కోలాటం పాత పాల్వంచ వారు గురువారం అంకమ్మ జాతరలో మారగాని శ్రీనివాస్ చేతుల మీదుగా రూ.10,116 నగదు బహుతిని అందుకున్నారు.

## బండి సంజయ్‌ని జైల్లోనే ఉంచాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం, ఏప్రిల్ 6 - ప్రభాతవార్త:*
నిరుద్యోగులు, విద్యార్థులు టార్గెట్‌గా జరుగుతున్న లీకేజీ వ్యవహారంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ పాత్ర ఉందని తేలిపోయిందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పదవ తరగతి పరీక్షా పత్రాల లీకేజీలో పోలీసులు చేసిన విచారణలో బండి సంజయ్ అడ్డంగా దొరికిపోయారని, అలాంటి వ్యక్తికి రాజ్యాంగ బద్ధంగా సక్రమించే ఏ పదవులకు అర్హత లేదనాన్నరు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన ఎంతో మంది లక్షలకు లక్షలు ఖర్చులు చేస్తూ తమ పిల్లల చదువుల కోసం కష్టపడుతుంటే ఇలా లీకులకు ఒడికట్టడం సమంజసం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, నాగుల రవికుమార్, వంగా రవిశంకర్, రంజిత్, ఓంసాయిలు పాల్గొన్నారు.



## సంపూర్ణ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం

*కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 6 - ప్రభాతవార్త:*




దైనందిన జీవితంలో వ్యక్తిగత ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. గురువారం కొత్తగూడెం, కూలీలైన్ ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మంచి ఆహారపు అలవాట్లను, తగిన శారీరక శ్రమ ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ధ్యానం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ధ్యానం చేయడం వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుందని, తద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మకనకడ్, జాయింట్ సెక్రటరీ కాసాని రమేష్, పురుషోత్తంరావు, నిరంజన్‌రావు, మెండు రాజమల్లు, లక్కినేని సత్యనారాయణ, సుంకర మణికంఠ రెడ్డి, హెచ్‌ఎం రమాదేవిలు పాల్గొన్నారు.

## హనుమజ్జయంతి వేడుకలు

**-భక్తుల బైక్‌ర్యాలీ**

*ములకలపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :*



ములకలపల్లి మండల కేంద్రంలో ఆంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి వేడుకలను గురువారం ఘనంగాన ఇర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ సభ్యులు, హనుమాన్ భక్తులు ములకలపల్లి ఆంజనేయస్వామి ఆలయం నుంచి శివాలయం, సాయిబాబా ఆలయం, మెయిన్‌రోడ్ మీదుగా మాధారం వరకు భారీ బైక్ ర్యాలీ చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు, హనుమాన్ చాలీసా, చాలీసా పారాయణం నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ సభ్యులు శెనగపాటి రవి, సత్యనారాయణరాజు, బిక్కుమళ్ల సుధాకర్, మేకల రాజేష్, సత్యనారాయణరెడ్డి, గొడ్ల రాజు, గంటా వెంకటేశ్వర్లు, నరేష్, వంశీ, జంపాల శివ, కృష్ణ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో గ్రాడ్యుయేషన్ డే

*లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 6 - ప్రభాతవార్త:*



లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి కిడ్స్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ శ్రీను నాయక్ పాల్గొని యూ కేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. చిన్నారులను సరైన పాఠశాలలో చేర్చడమే తల్లిదండ్రుల మొదటి బాధ్యత అని, రేపటి పిల్లల భవిష్యత్తుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా వారి పాత్రను పోషించాలని ఆయన తెలిపారు. డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, వీరేంద్ర చౌదరి, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, కిడ్స్ హెచ్‌ఎం సౌజన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకర్లలో కంటి వెలుగు శిబిరం

*జూలూరూడు, ఏప్రిల్ 6 - ప్రభాతవార్త:*
మండలంలోని కాకర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచ్ రజిని పాలొనగని ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, కంటి పరీక్షలు చేయించుకొని కళ్లద్దాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎసవ్ మండల అధ్యక్షుడు పొన్నెకంటి సతీష్‌కుమార్, ఉపసర్పంచ్ చీమలపాటి కొండయ్య, పంచాయతీ కార్యదర్శి నానీబాబు, వెంక్య, చెరుకుమళ్ల నవీన్, వెంకటేశ్వర్లు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.






## సునీతకు అంతర్జాతీయ అవార్డు ప్రధానం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



సహృదయ సేవా సంస్థ ఫౌండర్ తుల్లు బెల్లు సునీత బూర్గంపహాడ్ తహసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సహృదయ సేవా సంస్థ ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాలుగా సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్నారు. వీరి సేవలను గుర్తించిన సర్వకుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహారాష్ట్రలో ప్రసిద్ధి చెందిన ప్రముఖ సింగర్, యాక్టర్ త్యాగరాజన్, పూణేకి చెందిన ప్రముఖ డాక్టర్ చలసాని వెంకట సాయి, విజయ జోషి, ఫేమస్ డైరెక్టర్ కహానే, తేజస్వని కాంబ్లి చేతుల మీదుగా పూణేలో అంతర్జాతీయ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. సమాజంలోని పేదల పట్ల తన బాధ్యత మరింత పెరిగిందని అని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పేద కుటుంబాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి వారి కుటుంబాలు వెలుగులు నింపడానికి తన ఫౌండేషన్ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. సహృదయ సేవా సంస్థ సభ్యులందరి సహాయ సహకారాలతోనే ఈ అవార్డు పొందగలిగానని అని సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## నేత్రనందపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వసంత పక్ష పుష్కరోత్సవముల అనంతరం పునఃప్రారంభమైన భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. అర్చకస్వాములు ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకుని వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలవండి

### -ఎస్పీ డాక్టర్ వినీత్ జీ

చర్ల, ప్రభాతవార్త :



నిషేధిత మావోయిస్టు ఉద్యమంలో పనిచేస్తున్న ఆదివాసీలారా .. అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలిస్తే మెరుగైన పునరావాసం కల్పిస్తామని ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్‌లో మావోయిస్టు ఉద్యమంలో ఉన్న 16 మందికి చెందిన కుటుంబసభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడారు. మండలంలోని



ఎర్రంపాడు, కొండవాయి, కిష్టారంపాడు, బట్టిగూడెం, రాళ్ళాపురం, బూరుగుపాడు, చెన్నాపురం, కొరసం పాడు, అశ్వాపురం మండలంలోని చింతిర్యాల గ్రామాలకు చెందిన ఆదివాసీలు ప్రస్తుతం నిషేధిత మావోయిస్టు పార్టీలో చేరి అజ్ఞాత జీవితం గడుపుతున్నారని అన్నారు. ఏజెన్సీ గ్రామాలలో నివసించే అమాయక ఆదివాసీలను మావోయిస్టులు భయ బ్రాంతులకు గురి చేసి బలవంతంగా పార్టీలో చేర్చుకుని వారి స్వార్ధప్రయోజనాల కోసం చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. మావోయిస్టు ఉద్యమంలో ఉండలేక జనజీవన స్రవంతిలో కలవాలని ఉన్నవారు ఎవరైనా ఉంటే తమ కుటుంసభ్యుల ద్వారా కానీ, బంధు, మిత్రుల ద్వారా కానీ, జిల్లా ఎస్పీ కార్యాలయంలో కాలనీ, పోలీసు స్టేషన్‌లో కానీ లొంగిపోయినట్లు అయితే ప్రభుత్వం తరుపున అందాల్సిన సౌకర్యాలన్ని అందజేస్తామన్నారు. జిల్లాలలో గతంలో 28 మంది మావోయిస్టు పార్టీలో పనిచేశారని, ఇప్పుడు కేవలం 14 మంది మాత్రమే ఉన్నారన్నారు. ఉద్యమంలో ఉన్న తమ వారిని బయటకు తీసుకువచ్చి జన జీవన స్రవంతిలో కలిపే బాధ్యత కుటుంబసభ్యులపై కూడా ఉందన్నారు. అనంతరం ఆయా కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయిమనోహర్, ఏఎస్పీ పరితోష్ పంకజ్, సీ.ఐ అశోక్, అశ్వాపురం సీ.ఐ శ్రీనివాస్, ఎస్సైలు వెంకటప్పయ్య, సూరి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అండగా ఉంటాం .. అధైర్య పడొద్దు

### -ఎమ్మెల్యే పొదెం వీరయ్య

చర్ల, ప్రభాతవార్త :

ఆపదలో ఉన్న వారికి కాంగ్రెస్ పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని అధైర్య పడవద్దని ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. గురువారం మండలంలోని గోగుబాక, గుగ్గునూరు, లింగాపురం, కొత్తపల్లి గ్రామాలలో పర్యటించారు. ఇటీవల అనారోగ్య కారణంగా మృతిచెందిన కుటుంబాలను ఆయన పరామర్శించారు. అనంతరం వారి చిత్రపటాలకు



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టు బాధిత రైతులతో కొద్ది సేపు మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కలివేరు ఆటో యూనియన్ సమస్యపై అధికారులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరించారు. ఆయన వెంట పీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, జడ్పీటీసీ ఇర్పా శాంత, ఎంపీటీసీ మడకం పద్మ, ముత్యాలస్వామి, ఆవుల పుల్లారావు, గుడపాటి సతీష్, అలవాల బాలు, పండు , తెల్లం నరేష్, సల్మాన్, నరేష్, శ్రీను, ం పాల్గొన్నారు.

# భద్రాద్రిలో ఘనంగా బిజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో 43వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి మాట్లాడుతూ.. 1980 ఏప్రిల్ 6వ తేదీన భారతీయ జన సంఘం నుండి భారతీయ జనతా పార్టీగా అవతరించిందని, దేశం కోసం ధర్మం కోసం పాటుపడే పార్టీ బీజేపీ మాత్రమేనని, భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను నిలుపుతూ నేటి యువతరానికి మార్గదర్శిగా నిలిచిందన్నారు. దేశ ప్రధాని ప్రపంచ వ్యాప్తంగా భారతదేశం ఖ్యాతిని చాటారు అన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం గల పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. అట్టడుగు నిరుపేదకు ప్రభుత్వ పథకాలు అందాలనే ఉద్దేశంతో అంత్యోదయ పథకంతో చిట్ట చివరి నిరుపేదకు లబ్ధి చేకూరేలా పనిచేస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో భారతీయయ జనతా పార్టీని అణగదొక్కాలని చూస్తున్నారని, కానీ ప్రజలు భారతీయ జనతా



పార్టీ వైపు చూస్తున్నారని, రాబోయే ఎలక్షన్‌లో కేసీఆర్ ప్రభుత్వానికి ఓటమి తప్పదని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుంటూ స్థానిక బస్టాండ్ సెంటర్ నందు కుంజ సత్యవతి జెండా ఎగురవేశారు. అశోక్‌నగర్ కాలనీలో జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు పార్టీ జెండాలను ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్రావు, ప్రధాన కార్యదర్శులు చెలుబోయిన వెంకన్న, త్రిబుల్ ఎక్స్ చక్రవర్తి, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీష్, మండల ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాసరావు, కొంజర్ల ముక్తేశ్వరరావు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పీసీ కేశవ్, యువ మోర్చా జిల్లా నాయకులు ములిశెట్టి నిఖిల్, యువ మోర్చా మండల అధ్యక్షులు అన్నం హరీష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గొర్రు ముచ్చు జయరాజు, మండల కార్యదర్శి బిఎస్.నారాయణ, సమీరా, యువమోర్చా నాయకులు ఓ.సాయి, హరి, ఈజ్జాడ గిరీష్, ఫణి, ఏబీవీపీ నగర కార్యదర్శి అన్నం సాయిలక్ష్మణ్, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, ఏ.రాంబాబు, ఓబీసీ మోర్చా నాయకులు సూరత్ సుదర్శన్, సాయి, కల్పన, తుర్రం అశోక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.2.40 కోట్ల విలువైన చెక్కును కలెక్టర్‌కు అందజేసిన మంత్రి

<u>ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:</u>



మౌళిక సదుపాయాల అభివృద్ధి నిమిత్తం మంజూరైన రూ. 2.40 కోట్ల విలువైన చెక్కును గురువారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కలెక్టర్ వి.పి. గౌతమ్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రఘునాథపాలెం మండలంలో మిగిలి ఉన్న డొంక రోడ్లు, ఇతర అభివృద్ధి పనుల నిమిత్తం మండల రైతుల అభ్యర్ధన మేరకు సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా 2.40 కోట్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. మండలంలో గతంలో 2 కోట్ల రూపాయలు కేటాయించి పలు అభివృద్ధి పనులకు కేటాయించడం జరిగిందని, ఆయా నిధులతో అనేక పనులు, డొంక రోడ్లు ఏర్పాట్లు చేశారన్నారు. మంజూరైన నిధులు మండలంలోని అభివృద్ధి పనులకు వినియోగించు కోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాటికాపరులకు ఆర్థిక సహాయం

## - డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇప్పించేందుకు కృషి: తోట ఉమారాణి

<u>ఖమ్మం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:</u>



ఖమ్మం నగరంలోని వైకుంఠధామంలో కాటికాపరి జాంబవంతుడు సొసైటీ ఆధ్వర్యంలో శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న కాటికాపరులకు 33వ డివిజన్ గాంధీనగర్ కార్పొరేటర్ తోట ఉమారాణి వీరభద్రంలు గురువారం వారి స్వగృహంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి బాలుకు 15వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శవాలకు అంత్యక్రియలు నిర్వహించే కాటికాపరులు వారి సంపాదనలో కొంతమేర వృద్ధులకు, అనాథలకు అన్నదానం, పండ్లు పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దీనలో భాగంగా తోట వీరభద్రం తండ్రి జ్ఞాపకార్థం వారి సేవలను గుర్తించి 15వేలు వితరణ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కాటికాపరుల సుదీర్ఘకాల సమస్య అయిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల గురించి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషిచేస్తానని తెలిపారు. వేణు, గట్టికొండ చుక్కయ్య, పడిశాల వీరస్వామి, ఏపూరి తరుణ్, సైదులు, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రంను ప్రారంభించిన ఆర్జేసీ కృష్ణ

<u>ఖమ్మం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:</u>

స్థానిక సాయిరాం థియేటర్ రోడ్ ప్రాంతంలో తారకరామ ఆటోనగర్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఇటువంటి సామాజిక కార్యక్రమలు చేపడుతున్న సొసైటీ వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోజెడ్ల రామ్మోహన్‌రావు, సొసైటీ అధ్యక్షులు మహంకాళి మల్లిఖార్జున్, ఫోర్‌వీలర్స్ అసోసియేషనన అధ్యక్షులు కేసగాని రవి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కన్నం ప్రసన్న, ఆయా సంఘాల నాయకులు బొలికొండ విజయ్, గంగవరపు శ్రీనివాస్, షేక్. పాషా, కె.ఎస్.రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# ఇఫ్తార్ విందులో పాల్గొన్న కూనంనేని

<u>కొత్తగూడెం మున్సిపాలిటీ, ఏప్రిల్ 6 - ప్రభాతవార్త:</u>



రంజాన్ పవిత్ర మాసంలో జరుగుతున్న ఇఫ్తార్ విందులో మత సామరస్యానికి ప్రజల మధ్య సోదర భావానికి ప్రతీకగా నిలుస్తున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టనంలోని ఓల్డ్ డిపో బైతుల్లా ఈ మజీదులో గురువారం సాయంత్రం జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, నయీంఖురేషి, వై.శ్రీనివాసరెడ్డి, అన్వర్ సాబ్రి తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభకు భారీగా తరలి రావాలి

<u>కొత్తగూడెం, ఏప్రిల్ 6 - ప్రభాతవార్త:</u>



భారత ప్రధాని నరేంద్రమోడీ హైదరాబాద్‌లోని సికింద్రాబాద్‌లో పరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 8వ తేదీన జరిగే బహిరంగ సభకు జిల్లా నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి రావాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ నెల ఏడో తేదీన రాత్రి 9 గంటలకు మణుగూరు నుంచి బయల్దేరే రైలులో నాయకులు, కార్యకర్తలు అందరూ రావాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రవీణ్ కుటుంబానికి కోనేరు ఆర్థిక సాయం

<u>సుజాతనగర్, ఏప్రిల్ 6 - ప్రభాతవార్త:</u>



ఇటీవల విద్యుత్‌షాక్‌కు గురై చికిత్స పొందుతున్న ప్రవీణ్‌కుమార్ కుటుంబానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ ఆర్థిక సాయం చేశారు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50 వేల నగదును ఆయన కుటుంబ సభ్యులు కరుణబాబు, కావ్యలకు అందించారు. ఈ కార్యక్రమంలో కోనేరు నాగేశ్వరరావు, గుమలాపురం సత్యనారాయణ, భూక్యా రాజేష్, వెంకటేష్, బూరుగు ప్రసాద్, నగేష్, ఉమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# హోంగార్డ్ ఆఫీసర్స్ కుటుంబాలకు ఆర్థిక సహాయం

<u>ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:</u>



జిల్లాలోని అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్న హోంగార్డులకు మంజూరైన బిల్లులు, విధి నిర్వహణలో మరణించిన బాధిత కుటుంబాలకు నగదు చెక్కులను గురువారం పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆర్ఐ శ్రీశైలం, హోంగార్డ్ అసోసియేషన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం వన్‌టౌన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన స్వామి

<u>ఖమ్మం క్రైం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:</u>



ఖమ్మం వన్‌టౌన్ సిఐ గా టి. స్వామి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్‌ను కమీషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# బీజేపీ అధికారంలోకి రావడం తథ్యం

<u>చుంచుపల్లి, ఏప్రిల్ 6 - ప్రభాతవార్త:</u>

భారతీయజనతా పార్టీ తెలంగాణలోకి అధికారంలోకి రావడం తథ్యమని బీజేపీ జాతీయ మీడియా సెల్ కో ఆర్డినేటర్ ఓబీసీ కేవీ రంగాకిరణ్ అన్నారు. బీజేపీ ఆవిర్భావించి నేటికి 42 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చుంచుపల్లి మండల విద్యానగర్‌కాలనీ పోలింగ్ బూత్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ జెండాను ఎగురవేశారు. నాయకులతో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ రెండుపార్లమెంట్ స్థానాల నుంచి నేడు అదికారాన్ని రెండు సార్లు కైవసం చేసుకునే స్తాయికి ఎదిగిందని, దేశ ప్రజలు భారత ప్రధాని నరేంద్ర మోడీపట్ల పూర్తి విశ్వాసంతో ఉన్నారని అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా సంక్షేమ పథకాలను బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రాయుడు నాగేశ్వరరావు, చింతలచెర్వు శ్రీనివాసరావు, సాయి కిరణన, రంగు లక్ష్మణ్‌కుమార్, రవి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.






# అన్ని గ్రామాలకు తాగునీరు అందించే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలి

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 06:*



పినపాక నియోజకవర్గంలోని సారపాక సీపీడబ్ల్యూ స్కీం పునరుద్ధరణ ద్వారా సారపాక పంచాయతీలోని అన్ని గ్రామాలకు తాగునీరు అందించే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఇల్లందు గెస్ట్‌హౌజ్ నందు ఐటీసీ, ఆర్‌డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ ఇంట్రా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమన్వయంతో పనిచేసి గ్రామ పంచాయతీలోని ప్రజలకు మంచి నీటి ఇబ్బందు లేకుండా చూడాలన్నారు. సీపీడబ్ల్యూ స్కీంను వెంటనే పునరుద్ధరణ చేయాలని అందుకు అవసరమై అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు ఐటీసీ అధికారులు అందుకు ఆర్‌డబ్ల్యూఎస్ పూర్తి సహాకారం అందజేయాలన్నారు. ఈ సమవేశంలో ఐటీసీ, మిషన్ భగీరథ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం

*అశ్వాపురం,ఏప్రిల్06,ప్రభాతవార్త.*




భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం పార్టీ నాయకులు మొండికుంటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్రనాయకులు,అగ్రికల్చర్ రైస్ రీసెర్చ మేనేజ్‌మెంట్ కమిటి సభ్యులు ముస్కు శ్రీనివాసరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు ఎంపీ సీట్లతో ప్రారంభమైన పార్టీ నేడు దేశంలో అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించి నరేంద్రమోడీ సారథ్యంలో గత తొమ్మిది స ంవత్సరాలుగా దేశాభివృద్ధికి అనేక సంస్కరణలు చేపట్టి,పేద మధ్యతరగతి ప్రజలకు అనేక సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి భారతదేశాన్ని అత్యున్నతస్థానానికి చేర్చిన ఘనత పార్టీకే దక్కిందని అన్నారు.రాష్ట్రంలో కేసీఆర్ నియంతృత్వ, అవినీతి పాలనపై ప్రతి కార్యకర్త పోరాటంచేసి రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తాటిపాముల ఐలయ్య,మండల కార్యదర్శి కోలా భాస్కర్,జిల్లా కార్యవర్గసభ్యులు సురకంటి లింగారెడ్డి,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొల్లు లింగారెడ్డి,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గోసుల రాములు,బలబద్ర రామకృష్ణ,బండ్ల నాగేశ్వరరావు, ఉమ్మా సుధాకర్‌రెడ్డి,సురకంటి మల్లారెడ్డి,మాదిరెడ్డి వెంకటరెడ్డి,క ొమటం రంగన్న,పాటి వెంకటరెడ్డి,భూక్యా రమేష్, కొండాబత్తుల మార్కండేయులు,మేడిపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 06:*

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు మాట్టాడుతూ హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్ర పటానికి దళితుల పక్షాన కృతజ్ఞతగా పాలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెన్నా అశోక్, జి. రమేష్, కె. రాజ్‌కుమార్, బి. సంజీవరావు, టీ. ప్రభుదాసు, ఎస్. తిరుమలరావు, మేకల రవి, జి.సృజన్, పి. ప్రసాద్. యేశావు, సంపత్, వెంకన్న, రవి, వెంకట్ మునెమ్మ, జ్యోష్ణ, మాధవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనీలకంఠేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.1.25 కోట్ల నిధులు

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 06:*



మణుగూరు శ్రీనీలకంఠేశ్వరునీ ఆలయంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన గురువారం మణుగూరు శ్రీ నీలకంఠేశ్వ రస్వామిని సందర్శించుకుని పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం రూ. 1.25 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా పనులు నిర్వహించన్నుట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు శంకర్‌రెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 06:*



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును గురువారం మణుగూరు ఏరియా ఇల్లందు గెస్ట్‌హౌజ్ నందు భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్(బీఆర్‌టీయూ) జిల్లా అధ్యక్షులు సానికొమ్ము శంకర్‌రెడ్డి కలిశారు.తొలుత నూతన జిల్లా అధ్యక్షులుగా సానికొమ్ము శంకర్‌రెడ్డి నియమాక పత్రం అందుకున్నారు. అనంతరం ప్రభుత్వ విప్ రేగాను శాలువతో సన్మానించారు. భూర్గంపాడు మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంచి నీటీ సమస్య పరిష్కరించాలి

**-మణుగూరు ఏరియి ఏస్వోటూ జీఎంకు గ్రామస్తుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 06:*



మణుగూరు మండలంలోని సింగరేణి నిర్వాసిత గ్రామం పెద్దిపల్లిలో మంచి నీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం గ్రామస్తులు స్థానిక జీఎం కార్యాలయంలో మణుగూరు ఏరియా ఏస్వోటూ జీఎం డి.లలిత్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఐఎఫ్‌టీయూ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 06:*

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం కొండాయిగూడెం, తిర్లాపురం, రామానుజవరం గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, ఆయా గ్రామాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాణాలు కాపాడేందుకే సిపిఆర్ శిక్షణ

**ప్రతి ఒక్కరికి సిపిఆర్ శిక్షణ అవసరం**

**డాక్టర్.శివ కుమార్**

*మణుగూరు రూరల్,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:*



ప్రాణాలు కాపాడేందుకే సిపిఆర్ శిక్షణ అని..గుండెపోటుకు గురైన వ్యక్తికి సత్వరమే సిపిఆర్ అందిస్తే వారి ప్రాణాలు కాపాడవచ్చునని మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో వీరబాబు ఆధ్వర్యంలో సిపిఆర్‌పై అవగాహన,శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో భాగంగా గుండెపోటుతో చనిపోయిన వ్యక్తిని ఏ విధంగా సిపిఆర్ చేయడం ద్వారా బ్రతికించే ప్రక్రియను మనిషిబొమ్మ సహయంతో ప్రాక్టికల్‌గా అధికారులకు,ప్రజాప్రతినిధులకు,ఐకేపి సిబ్బందికి చేసి చూపించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో గుండెపోటు ముప్పు పెరిగిపోతోందన్నారు. అప్పటి వరకు మూమూలుగా ఉన్నవాళ్లు అకస్మాత్తుగా కుప్పకూలిపోతున్నారు. అది హార్ట్‌ఎటాక్ అని తెలుసుకునేలోపే ప్రాణాలు పోతున్నాయి. అలా గుండెపోటుకు గురైన వారికి కార్డియోపల్మోనరీ రిసస్సిటేషన్ (సిపిఆర్) చేసి ప్రాణాలు కాపాడవచ్చు అన్నారు. దీని ద్వారా సిపిఆర్‌పై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించంతో పాటు గుండెపోటుకు గురైన వారికి సకాలంలో సిపిఆర్ అందేలా చర్యలు తీసుకోని వారి ప్రాణాలను కాపాడ వచ్చునన్నారు. అదేవిధంగా గు ండె జబ్బులు రాకుండా ఏలాంటి జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపిడివో వీరబాబు,ఎంపిటిసిలు,కో-ఆప్షన్ జావిద్ పాష,పంచాయితీ సెక్రటరీ శ్రీకాంత్,ఎపిఎం అహ్మదుల్లా తదితరులు పాల్గొన్నారు.




# 50 ఆకుల తునికాకు కట్టకు రూ.5 చెల్లించాలి

## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి డిమాండ్

ఇల్లెందు, ప్రభాతవార్త :

సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లెందు డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఇల్లెదులో నాయిని రాజన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, చంద్ర అరుణక్కలు మాట్లాడుతూ ఏబై తునికాకుల కట్టకు ఐదు రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాననఇన డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన పేద ప్రజలకు రెండో పంటగా జీవనం కొనసాగిస్తున్న శ్రమజీవుల శ్రమను ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. అడవి జంతువుల నుంచి ప్రమాదాలు నుంచి ఆకు సేకరించి గుత్తేదారులకు లాభాలను కట్టి పెడుతున్న వారికి శ్రమిస్తున్న గిరిజనులకు మాత్రం కష్టానికి తగ్గ ఫలితం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు రూపాయలు చెల్లించాలని, ఏడో తేదీన అనంతోగులో తునికాకు కాంట్రాక్టర్లతో జరిగే చర్చల్ని అశేష ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని మన డిమాండ్‌కు ఫలితాన్ని సాధించుకోవాలని



పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాపంథా ఇల్లెందు మండల కార్యదర్శి పూనెం కుమార్, జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, మండల నాయకులు బండారి సత్యం, నునావత్ తులిశా, కోటయ్య, శ్రీరాం, వీరన్న, కల్తి వెంకన్న, బుర్ర రాఘవులు, ఇస్లావత్ కోటేష్, బుర్ర లక్ష్మయ్య, ఇరుప లక్ష్మయ్య, గుర్రం యాదగిరి, అజ్మీర బిచ్చా, వాంకుడోత్ శంకర్‌లు పాల్గొన్నారు.

# ఆదివాసీలను మోసం చేసి సింగరేణిలో ఉద్యోగం

### - టీజీబీకేఎస్ నాయకునిపై ఆరోపణ- ఆదివాసీ అడ్వకేట్స్ అసోసియేషన్ ఉమ్మడి రాష్ట్రషాల కన్వీనర్ అరెం పాపారావు

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

ఆదివాసీలను, సింగరేణిని మోసం చేసి వారసునిగా సింగరేణిలో ఎస్.రంగనాథ్ అనే వ్యక్తి ఉద్యోగం చేస్తున్నారని ఆదివాసీ అడ్వకేట్స్ అసోసియేషన్ ఉమ్మడి రాష్ట్రాల కన్వీనర్ అరెం పాపారావు ఆరోపించారు. గురువారం ఇల్లెందు పట్టణం సమీపంలో సుభాష్‌నగర్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుదర్శనం రంగనాథ్ తండ్రి



సత్యనారాయణ అనే వ్యక్తి అసిస్టెంట్ సూపరింటెంట్ స్పెషల్ గ్రేడ్ పేరుతో జేకే-5 ఓసీలో పనిచేస్తున్నారని, ఆయన నకిలీ ధృవప త్రాలు ఇచ్చి సింగరేణిని మోసం చేశారని తెలిపారు. గిరిజన మహిళ జారె రాములమ్మను భార్యగా చూపించి జారె పెంటయ్య అల్లునిగా ఉద్యోగంలో చేరి ఆదివాసీలను, సింగరేణిని మోసం చేశారని తెలిపారు. దీనిపై ఇప్పటికే సింగరేణి సీఎండి, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని ఇప్పటి వరకు విచారణ కానీ, ఎలాంటి చర్యలు చేపట్టినట్లు లేదని, తక్షణమే విచారణ చేసి వాస్తవాలను వెలుగు తీసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఇల్లెందులో బీటీ రణదివే వర్ధంతి



ఇల్లెందు, ప్రభాతవార్త :

కార్మికోద్యమ నేత బీటీ రణదివే 32వ వర్థంతిని ఇల్లెందు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) బ్రాంచి కార్యదర్శి ఎండి అబ్బాస్, సీఐటీయూ మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణలు మాట్లాడారు. నీటిలో చేపల వలె నిత్యం కార్మికుల సమస్యల పట్ల దశాబ్దాలుగా అలుపెరగని పోరాటాలు చేశారన్నారు. చట్టాలుసాధించడానికి ఆయన ఎనలేని కృషి చేశారని తెలిపారు. ప్రతి కార్మికుడు రణదివే సాధించిన కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వీరయ్య, నల్లి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

కామేపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :

కామేపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను గురువారం దగ్ధం చేశారు. బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు భూక్యా శ్రీనునాయక్, భాగం రంగారావు, జిల్లా నాయకులు పోలూరి రామచంద్రయ్య, జాలే శ్రీనుయాదవ్, వేముల వెంకట్ నారాయణ, రాయల రమణయ్య, మండల పార్టీ అధ్యక్షులు జర్పల రామారావు మాట్లాడుతూ బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్టు చేశారన్నారు.సీఎం కేసీఆర్ కక్షపూరిత పాలన కొనసాగిస్తున్నారన్నారు.వెంటనే బండి సంజయ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. .ఈ కార్యక్రమంలో కొమ్మినేని భద్రయ్య, భాస్కర్, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, కృష్ణ, పాల్గొన్నారు.

### విద్యార్థులకు లెమన్ జ్యూస్, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ

ముచ్చర్ల, జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ,తరగతి పరీక్షలకు హాజరు అవుతున్న విద్యార్థులకు లెమన్ జ్యూస్, బిస్కెట్ ప్యాకెట్లను ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ గురువారం పంపిణీ చేశారు. సింగారపు రమేష్, రమ్య దంపతుల కుమార్తెల ఓణీల ఫంక్షన్‌కు సర్పంచ్ లూసీ హాజరై పిల్లలను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తీర్దాల చిదంబరరావు మల్లెంపాటి నర్సింహారావు, వార్డు సభ్యులు మూడ్ మహేందర్, పంచాయితీ సెక్రటరీ బి.రవికుమార్, గ్రామ పంచాయితీ సిబ్బంది అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సీపీఆర్‌పై శిక్షణ: ఎమ్మెల్యే హరిప్రియ

కామేపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:

ప్రజల ప్రాణాలు, సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కెసిఆర్ నేతృత్వంలో ప్రతి ఒక్కరికి సీపీఆర్‌పై శిక్షణ ఇస్తుందని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. రైతు వేదికలో గురువారం నిర్వహించిన సీపీఆర్ శిక్షణా ప్రసంగిస్తూ శిక్షణ కార్యక్రమం డాక్టర్ నెల్లూరి చందన సారథ్యంలో జరగడం చాలా సంతోషకరమన్నారు.సీపీఆర్‌పై ముందుగా వైద్య శాఖ సిబ్బందికి ఆ తర్వాత వివిధ విభాగాల అధికారులకు ప్రభుత్వం శిక్షణ ఇస్తుంద న్నారు. ఆపద సమయంలో ప్రజా ప్రతినిధులు సైతం గుండెపోటుకు గురైన వ్యక్తిని కాపాడుకునే విధంగా ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వార్డు మెంబర్లు సైతం శిక్షణ తీసుకోవడంలో భాగస్వామ్యం కావాలని ప్రభుత్వం సూచించిందని అన్నారు.సీపీఆర్‌పై శిక్షణ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఎవరైనా గుండెపోటుకు గురైతే అతడిని చికిత్స నిమిత్తం ఇతర పట్టణ ప్రాంతాలలోని ఆస్పత్రులకు తీసుకెళ్ళేలోపు ఎంతో మంది తమ ప్రాణాలను కోల్పోయిన సందర్భాలు ఉన్నాయన్నారు.శిక్షణపై అవగాహన పెంచుకుంటే గుండెపోటుకు గురైన వ్యక్తిని సీపీఆర్‌తో అప్పటికప్పుడే ప్రాణాలను రక్షించుకోవచ్చునన్నారు.గుండెపోటుకు గురైన వ్యక్తికి ఎన్నిసార్లు చాతి భాగంలో చేతులతో నొక్కాలి.. ఎంత సమయం తీసుకోవాలి... తదితర విషయాలను డాక్టర్ చందన అవగాహన కల్పించి చైతన్యపరిచారు.సీఎం కేసీఆర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని శిక్షణ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అవగాహన కల్పించేలా ప్రోత్సహిస్తున్నా రన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ సునీతరాందాసు, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, తహశీల్దార్ కోట రవికుమార్, ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, తీర్దాల చిదంబరావు, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మీరాజు



నాయక్, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ అంతోటి అచ్చయ్య, కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, హెచ్ఇవో బానోత్ దూప్‌సింగ్, జిల్లా నాయకులు కీసర విష్ణువర్ధన్‌రెడ్డి, మూడు కృష్ణప్రసాద్‌నాయక్, సర్పంచులు అజ్మీర రాందాస్, బానోత్ రవి, ఎంపీటీసీలు లకావత్ సునీత, నాయకులు కాట్రాల రాంబాబు, కేలోత్ భాస్కర్, అజ్మీరా బన్సీలాల్, కొనకంచి శంకర్, కన్నమాల రాంబాబు, బత్తుల పుల్లయ్య, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జీఎం

ఇల్లెందు, ప్రభాతవార్త :



వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్‌ను సింగరేణి ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏరియా ఈజీఎం జేకే ఓసీ రెమిడేయేషన్ ప్లాన్‌లో భాగంగా సింగరేణి సంస్థ ఖమ్మం జిల్లాలోని సీతారాంపురం, ఉసిరికాయలపల్లి, భాగ్యనగర్‌తండా, కారేపల్లి, పోలంపల్లి, టేకులగూడెం గ్రామాల్లో చేపట్టిన కమ్యూనిటీ హాలు, సీసీ రోడ్లు, సోలార్ లైటింగ్ టవర్స్, ఆర్వో వాటర్ ప్లాంట్, చెక్‌డ్యాం పనుల వివరాలను తెలియజేశామన్నారు. అనంతరం నూతన జేకే ఉపరితలగని విస్తరణ పనుల వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లారపు మల్లయ్య పాల్గొన్నారు.

## సేవాలాల్ దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ పూజలు



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు సమీపంలోని కోటి లింగాల క్రాస్ రోడ్డులోని సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ దేవాలయం ఆవరణలోని (మేరామ భవాని) జగదాంబ దేవి అమ్మ వారి పూజా కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు గురువారం పాల్గొని పూజలు చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఇల్లెందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, నాయకులు పాషా, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బానోత్ రవినాయక్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్లుగా నియామకం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :





ఇల్లెం దు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా జొన్నలగడ్డ అరవిందస్వామి, ఇల్లెందు పట్టణ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ఎస్‌కె పాషాలను టీపీసీసీ కమిటీ నియమించింది. ఈ మేరకు వారు ఈ విషయాన్ని గురువారం వెల్లడించారు. తమ నియామకానికి సహకరించిన టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, పొదెం వీరయ్య, టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్ మన్నె సతీష్, కోఆర్డినేటర్ నవీన్, మహబూబాబాద్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జి శివకుమార్, నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగేందర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. తమపై నమ్మకంతో బాధ్యతను ఇచ్చినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా తమ వంతు కృషి చేస్తామన్నారు.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కామేపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:

కామేపల్లిలో బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను పార్టీ మండల అధ్యక్షులు జర్పుల రామారావు ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు పార్టీ విస్తరించాలని, భారత ప్రభుత్వం ఆందిస్తున్న పతకాలను విస్తృతంగా ప్రచారం చేయాలనీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ వేడుకలలో రాష్ట్ర, జిల్లా నాయకులు భూక్యా శ్రీనునాయక్, భాగం రంగారావు, జిల్లా నాయకులు పోలూరి రామచంద్రయ్య, జాలే శ్రీనుయాదవ్, వేముల వెంకట్‌నారాయణ,రాయల రమణయ్య, కొమ్మినేని భద్రయ్య, భాస్కర్, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, కృష్ణ, నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాల ద్వారా 12 రకాల సరుకులు ఇవ్వాలి

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త):*

రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు 12రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా ఇవ్వాలని పివైఎల్, పిఓడబ్ల్యూలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు గురువారం స్థానిక సిపిఐఎంఎల్ ప్రజాపంథా కార్యాలయంలో సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా 10 కేజీల సన్న బియ్యం, వంట నూనె, కందిపప్పు, పెసర పప్పు, గోదుమపిండి, పంచదార, టిపోడి, ఉప్పు, కారం, పసుపు, చింతపండు, పల్లీలు, సబ్బులు తదితర వస్తువులు ఉచితంగా పంపిణీ చేయాలని అన్నారు. రేషన్ కార్డుల కోసం గత 4సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నా కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా కాలం వెళ్ళదీస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గోకినేపల్లి ప్రభాకర్, వాసం బుచ్చిరాజు, కంగాల భూలక్ష్మి, జి గంగ, బాడిస లక్ష్మణరావు, కుంజ అర్జున్, కబ్బాడి కవిత, మున్నేషు తదితరులు పాల్గొన్నారు.






## దమ్మపేటలో చలివేంద్రాల ఏర్పాటు



*దమ్మపేట, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త):*

మండల కేంద్రం దమ్మపేట పంచాయతీలో గురువారం మూడు చోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు దాహర్తిని తీర్చే విధంగా ప్రధాన కూడలిలు అయిన బాలాజీ సెంటర్, అర్బన్ కాలనీ రోడ్ ఎదురుగా, మల్లారం రోడ్ ఎదురుగా గల బస్‌స్టాండ్ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి



*వైరా, ఏప్రిల్06,(ప్రభాతవార్త):*

బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు, తాటిపూడి గ్రామానికి చెందిన క్రిష్ణ ఫ్లెక్సీ నిర్వాహకుడు జవ్వాజి నాగరాజు పుట్టినరోజును వైరా మండలంలో రాజకీయాలకు అతీతంగా యువత పెద్ద ఎత్తున నిర్వహించారు. వైరాలోని స్థానిక రింగు రోడ్డు వద్ద పెద్ద ఎత్తున టపాసులు పేలుసూనత కార్యకర్తల మధ్య జవ్వాజి నాగరాజు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా జవ్వాజి నాగరాజు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ జీవితంలో ఏదో ఒకటి సాధించాలనే పట్టుదలతో ముందుకు పోవాలని సూచించారు. అదేవిధంగా సేవా కార్యక్రమాలను అలవరచుకొని ఆపదలో ఉన్నవారికి అండగా ఉండి మేమున్నామని భరోసా ఇవ్వాలని నాగరాజు తెలిపారు. అనంతరం ఆలయంలో నాగరాజు, అశ్విని దంపతులు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

## 18 నుండి వైరాలో చేపల వేట



*వైరా, ఏప్రిల్06,(ప్రభాతవార్త):*

ఈ నెల18నుండి వైరా రిజర్వాయర్‌లో చేపల వేట కొనసాగుతుందని మత్స్య కార్మిక సహకార సంఘం తీర్మానించింది. గురువారం మత్స్య కార్మిక సహకార సంఘం అధ్యక్షులు షేక్ రహీం అధ్యక్షతన పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మత్స్య కార్మికుల సమస్యలు చర్చించారు. కార్మికుల భీమా గురించి చర్చించడంతో పాటు చేపల వేట కొనసాగించాలని మత్స్యశాఖ అధికారులకు వారు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

*తల్లాడ, ఏప్రిల్ 06, (ప్రభాతవార్త*



స్థానిక ఆర్‌సిఎం చర్చి వద్ద సైకిల్‌పై రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తిని వ్యాన్ ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. నారాయణపురంకు చెందిన పి.యాదగిరి సైకిల్‌పై రోడ్డు దాటుతుండగా ఖమ్మం నుంచి సత్తుపల్లి వైపు వెళుతున్న టాటా ఏస్ ఢీకొనటంతో తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*ఆత్మకూర్(ఎస్), ఏప్రిల్ 6, (ప్రభాతవార్త):*

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండల పరిధిలోని గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. మండల కేంద్రంలో ు పందిరి రాంరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు.

## ఘనంగా అంజయ్య జన్మదిన వేడుకలు

*పెన్‌పహాడ్, ఏప్రిల్ 6, (ప్రభాతవార్త):*

బీఆర్ఎస్ జిల్లా నాయకులు, జెడ్‌పీటీసీ మామిడి అనిత బర్త మామిడి అంజయ్య పుట్టినరోజు వేడుకలను మండలంలోని వివిధ గ్రామాలతో పాటు సూర్యాపేటలోని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో మంత్రి సమక్షంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి అంజయ్యకు శుభాకాంక్షలు తెలియజేసి కేక్‌కట్ చేసి ఆశీస్సులు తెలిపి కేక్ తినిపించారు. అదేవిదంగా అంజయ్య సతీమణి మండల జెడ్‌పీటీసీ మామిడి అనిత సమక్షంలో మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో స్థానిక సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అంజయ్య పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, సూర్యాపేట జెడ్‌పీటీసీ జీడి బిక్షం, జిల్లా మహిళా నాయకురాలు గార్లపాటి స్వర్ణ, కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, సర్పంచ్ నగేష్, మండల నాయకులు రణపంగ సైదులు, గాయం కరుణాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గుగ్గిల సోమయ్య, అరవింద్, వీరయ్య, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో రాజకీయం చేయడం సరైనది కాదు

*నూతనకల్, ఏప్రిల్ 6, (ప్రభాతవార్త):*

విద్యార్థుల జీవితాలతో రాజకీయం చేయడం సరైన పద్ధతి కాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు బావిభారత పౌరులని, వారి భవిష్యత్తును రాజకీయం చేయొద్దని, వారి జీవితాన్ని రాజకీయం చేసి వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేయొద్దని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీ పార్టీలు వారి స్వలాభం కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఈ పరిస్థితులన్నింటినీ రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని ఈ వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు ప్రజలే సమాధానం చెబుతారని వారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు కట్ట మల్లారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బొద్దుపల్లి అంజయ్య, జటంగి గణేష్, ముగ్గుల వెంకన్న, ఇమ్మారెడ్డి, మహేష్‌రెడ్డి, కేశవాచారి, లింగారెడ్డి, భాను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో రంజాన్‌ను జరుపుకోవాలి

*తుంగతుర్తి, ఏప్రిల్ 7, (ప్రభాతవార్త):*

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తాసిల్దార్ రాంప్రసాద్ అన్నారు. గురువారం తాసిల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన ముస్లిం మత పెద్దల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంపిణీ చేసే నూతన వస్త్రాలతో పాటు ఇఫ్తార్ విందు కార్యక్రమాలపై ముస్లిం మత పెద్దలతో చర్చించారు. శాలిగౌరారం, అడ్డగూడూరు, మోత్కూర్, తిరుమలగిరి, నాగారం, జాజిరెడ్డిగూడెం, తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్, మండలాల ముస్లిం సోదర సోదరీమణులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున 1500 జతల నూతన వస్త్రాలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇఫ్తార్ విందుకు అయ్యే డబ్బును త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మైముద్ అలీ, మత గురువు అబ్దుల్ ఆహద్, ఎండీ మజీద్, ఎస్‌కే సైదా, బాబా, షర్ఫుద్దీన్, తో పాటు వివిధ మండలాల ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## అంధత్వాన్ని దూరం చేయడానికే కంటి వెలుగు

*పెన్‌పహాడ్, ఏప్రిల్ 6, (ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లోని ప్రజల్లో ఉన్న అంధత్వాన్ని దూరం చేయడానికే రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో కంటి వెలుగును ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను చేపట్టిన ప్రజల మన్ననలను పొందుకున్నారని తెలిపారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం



*దమ్మపేట, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త):*

మండల కేంద్రం దమ్మపేటలో భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల అధ్యక్షులు దారా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. కాగా కార్యక్రమానికి హాజరైన నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ భూక్యా ప్రసాదరావు పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా బిజెపి 43వ ఆవిర్భావ దినోత్సవం ఎంతో ఉత్సాహంగా, వైభవంగా జరుపుకుంటుందని అన్నారు. 1980 ఏప్రిల్ 6న ఆవిర్భవించినప్పటి నుండి బిజెపి చాలా ముందుకు వచ్చిందని దేశంలో అత్యధిక సంఖ్యలో ఎంపిలు, ఎమ్మెల్యేలు, కౌన్సిలర్‌లతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని అన్నారు. బిజెపి పార్టీ అనేది ప్రతీ మనిషి ఆలోచన నుండి ఉజ్వలించిన మార్పు, దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దిన పార్టీ అని, ప్రపంచ దేశాలన్నిటి చూపుని భారతదేశంవైపు తిప్పిన పార్టీ అని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, పాల్గొన్నారు.

## 3వ రోజుకు చేరిన నిరసన దీక్ష



*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త):*

మండల పరిధిలోని వినాయకపురం పంచాయతీ ఎర్రగుంటపల్లి పేద గిరిజనులు చేస్తున్న నిరసన దీక్ష గురువారం నాటికి 3వ రోజుకు చేరుకుంది. కాగా దీక్షా శిబిరాన్ని నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ సందర్శించి వారికి మద్దతు తెలిపారు. ఇంటి స్థలాల కోసం మీరు చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైనదని ఈ విషయంపై తాను అధికారులతో మాట్లాడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు పాల్గొన్నారు.

# హనుమాన్ వీరశోభాయాత్ర

### -పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు



కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 6

కారేపల్లి విశ్వహిందూపరిషత్-భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ వీర శోభాయాత్ర భారీ మోటారు సైకిళ్ల ర్యాలీతో గురువారం నిర్వహించారు. కారేపల్లి రైల్వే స్టేషన్, బస్టాండ్ సెంటర్, బిసి కాలనీ, భరత్‌నగర్ మీదుగా 150 ద్విచక్రవాహనాలతో నిర్వహించిన ర్యాలీ సంత వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలోని ఆంజనేయస్వామి వారి ఆలయానికి చేరుకుంది. కారేపల్లి, ఇతర ప్రాంతాల్లో గురువారం హనుమాన్ జన్మ ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పలు దేవాలయాల్లో తెల్లవారు ఝామునుండే భక్తులు ఆలయాలకు చేరుకుని ఆంజనేయస్వామి విగ్రహానికి సిందూరంపూసి తమలపాకులతో ప్రత్యేక పూజలు చేసారు. కారేపల్లి పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పలువురు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అనంతరం సంత ఆంజనేయస్వామి వారి ఆలయం వద్ద తీర్ద ప్రసాదాలు అందజేసారు. ఈ సందర్బంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు జంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హిందూ తత్వమనేది మనిషి జీవన విదానాన్ని సూచిస్తుందని చెప్పారు. ఎన్నో సంవత్సరాలుగా హనుమాన్ జయంతి కార్యక్రమాన్ని పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకుంటున్నట్లు చెప్పారు. కొలిచిన వారి కోరికలను ఆంజనేయస్వామి తీరుస్తూ కలియుగంలో చిరంజీవిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు గొడుగు శ్రీనివాసరావు, గ్రామస్తులు పిల్లి వెంకటేశ్వర్లు, యర్రా నరసింహారావు, సురేష్ బూబ్, రాము దరక్, వైభవ్ మణియార్, తరుణ్ బూబ , బోళ్ల కొమరయ్య, చింతల సంపత్, చౌడవరపు రమేష్, తురక నారాయణ, సాంబయ్య, ఉడుతల సంపత్, ఆమంచి బిక్షపతి, గంగరబోయిన సాయిపూర్ణ, యర్రా చక్రపాణి, చెవుల చందు, నాగుబండి పిచ్చియ్య, సాయి భరత , పేర్ని వెంకటేశ్వర్లు, జి నాగేశ్వరరావు, పోతురవి తదితరులు పాల్గొన్నారు.




## గురవమ్మ జాతర ప్రారంభం





కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 6

సింగరేణి మండలం పేరుపల్లిలో ప్రతి ఏడాది నిర్వహించే గురవమ్మ తల్లి జాతర వైబవంగా గురువారం ప్రారంభమైంది. అనాదిగా వస్తున్న పేరుపల్లికి చెందిన పర్సా ప్రకాశరావు వంశానికి చెందిన వారు వారి ఇంటి నుండి గురవమ్మ తల్లి దేవతామూర్తులకు పవిత్ర స్నానాలు చేయించి మేళతాళాలతో నృత్యాలు చేస్తూ ఆలయం వద్దకు వెళ్లి పూజలు నిర్వహించారు. మొదటి రోజున పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా నాగేశ్వరరావు మాట్లాడుతూ 5 రోజుల పాటు నిర్విరామంగా కొనసాగే జాతరకు విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు ఇతర సౌకర్యాలు కల్పించామన్నారు. శుక్రవారం జలబిందెలు, శనివారం అమ్మవారి కళ్యాణం, ఊరేగింపు, ఆదివారం పూలకత్తెర, సోమవారం గ్రామప్రభలు, 11న మంగళవారం బోనాల సమర్పణతో జాతర ముగుస్తుందన్నారు. జాతర సమయంలో ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకున్నామని చెప్పారు. దర్శనం చేసుకునేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రజలు జాతరకు తరలివచ్చి అమ్మవారి కృపను పొందాలని కోరారు.

## అన్నప్రాసన వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు

కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 6

మండల పరిధిలోని పేరుపల్లికి చెందిన సింగరేణి ఉద్యోగి అజ్మీర రవి-లావణ్యల కుమారుడు యోగేష్ అన్న ప్రాసన వేడుకల్లో గురువారం బిఆర్ఎస్ నేతలు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ నేత అజ్మీర వీరన్న, వాంకుడోతు నరేష్, హనుమా నాయక్, రాంకి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ



వైరా, ఏప్రిల్06,ప్రభాతవార్త:

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మండల పరిధికి చెందిన 8 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులకు గాను రూ.2,22,500లు విలువ గల చెక్కులను వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఏఎంసి చైర్మన్ బిడికె.రత్నం, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, టిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, 14వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, వైరా టౌన్ మహిళా విభాగం అధ్యక్షురాలు సక్కుబాయి, వనమా విశ్వేశ్వరరావు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పసుపులేటి మోహన్‌రావు, రత్నరాజు, గంగదేవుల నరేష్, నాగేశ్వరరావు, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వీరయ్యకు కాంగ్రెస్ నాయకుల నివాళులు

వైరా, ఏప్రిల్06,ప్రభాతవార్త:



సిరిపురం గ్రామంలో బుధవారం రాత్రి మృతి చెందిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు, మట్టూరి వీరయ్య మృత దేహాన్ని టిపిసిసి సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, కట్ల సంతోష్, కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి వ్యక్తిగత సహాయకుడు కె.పుల్లయ్య సిరిపురంలోని వారి నివాసం వద్ద సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రేణుకాచౌదరి మట్టూరి వీరయ్య మట్టూరి వీరయ్య కుమారుడు వెంకటేశ్వరరావును ఫోన్‌లో పరామర్శించారు. వీరయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె ప్రార్ధించారు. నివాళులు అర్పించిన వారిలో పానెం భాస్కర్, గుత్తికొండ వీరబాబు, బండ్ల కృష్ణ ఉన్నారు.

**మల్లు నందిని నివాళి:** పార్టీ సీనియర్ నాయకుడు మట్టూరి వీరయ్య అకాల మరణం పట్ల ఖమ్మం జిల్లా కాంగ్రేస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మరణం కాంగ్రేస్ పార్టీకి తీరని లోటని భట్టి సతీమణి మల్లు నందిని అన్నారు. ఆయన భౌతికఖాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరయ్య అంతిమయాత్రలో పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాలోతు రాందాస్‌నాయక్, వ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**వీరయ్యకి మదన్‌లాల్ సంతాపం:** సీనియర్ కాంగ్రేస్ నాయకులు మట్టూరి వీరయ్య మరణించిన విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ సిరిపురం వెళ్లి వీరయ్య భౌతికఖాయం వద్ద పూలమాల వేసి నివాళి అర్పించారు. వీరయ్య కొడుకు వెంకటేశ్వరరావును ఓదార్చారు. నివాళి అర్పించిన వారిలో దొంతెబోయిన వెంకటేశ్వర్లు, మేదరమెట్ల శ్రీనివాసరావు, మాదినేని దుర్గాప్రసాద్, దొంతెబోయిన గోపియాదవ్, కారుకొండ బోస్, అయినాల కనకరత్నం, నారపోగు కిరణ్, విలాసాగరం నరేష్, ఉన్నారు.

## జవ్వాజి నాగరాజు జన్మదిన వేడుకలు



వైరా, ఏప్రిల్06,ప్రభాతవార్త:

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు రాములునాయక్ ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ యువజనన విభాగం అధ్యక్షులు జవ్వాజి నాగరాజు జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బిడికె.రత్నం, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, లాల్‌మహ్మద్, వ బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, పసుపులేటి మోహన్ రావు, డాక్టర్ కోటయ్య, వనమా విశ్వేశ్వరరావు, సక్కుబాయి, చల్లా సతీష్, మెరుగు రత్నరాజు, సాదం రామారావు, పిల్లలమర్రి ప్రదీప్, శ్రీను, పిడియాల వినోద్, నల్లగొర్ల భరత్, కాంపల్లి సురేష్, చరణ్, శ్రీరామ్, నరేష్, ప్రవీణ్, సతీష్, గంగదేవుళ్ళ నరేష్, దాసరి శ్రీను, నాగేశ్వరరావు, యువజన విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు రాష్ట్రాల ఎద్దుల బండి లాగు పోటీలు

వైరా, ఏప్రిల్06,ప్రభాతవార్త:



మండలం దాచాపురం, గన్నవరం గ్రామాల వద్ద ఆంధ్రా తెలంగాణ బోర్డర్‌లో లక్ష్మీ తిరుపతమ్మ, గోపయ్య స్వామి కళ్యాణం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ఎద్దుల బండి పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం సాయంత్రం వైరా ఎస్సై శాఖమూరి వీరప్రసాద్ ప్రారంభించారు. 6,7 తేదీల్లో సాయంత్రం వేళ మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 10గంటల వరకు జరుగు పోటీలను సీనియర్, జూనియర్‌లుగా విభజించి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 6వ తేదీ సీనియర్ ఎద్దులకు, 7తేదీ జూనియర్ ఎద్దులకు, 1 నుండి 8 వరకు బహుమతులు, రూ.30వేలు ప్రధమ బహుమతి, చివరి 8వ బహుమతి రూ.30వేలుగా, అలాగే జూనియర్స్‌కు 1 నుండి 8 వరకు ప్రధమ బహుమతి రూ.25వేలు, చివరి 8వ బహుమతి రూ.5 వేలుగా ఉంటాయని తెలిపారు. మహిళలకు తాడు లాగు పోటీలు గురువారం ఉదయం ప్రారంభం కాగా, పురుషులకు ట్రాక్టర్ రివర్స్ నడిపే పోటీలు శుక్రవారం ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గరికపాడు సొసైటీ చైర్మన్ అయిలూరి కృష్ణారెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మమ్మద్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బిస్కెట్స్, కార అందజేత

**వైరా,:** నవోదయ కోచింగ్ తీసుకుంటున్న సిపిఎస్ వైరా గుట్టబడి పాఠశాల విద్యార్ధులకు వైరాకు చెందిన స్వీట్ షాపు ధేషకొండ లక్ష్మీ బిస్కెట్స్, కార అందజేశారు. తమ పాఠశాల విద్యార్ధులకు స్వీట్స్, కార అందజేసినందుకు గాను పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సాంకేతిక లోపంతో ఆగిన గూడ్స్ రైలు

### -భారీగా నిలిచిన వాహనాలు

కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 6



సింగరేణి మండలం ఇల్లందు-ఖమ్మం రహదారి మార్గంలో గాంధీనగరం రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం సాంకేతిక లోపంతో గూడ్సు రైలు నిలిచింది. దీంతో గంటకు పైగా ప్రదాన రహదారి మార్గంపై బారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఖమ్మం-ఇల్లందు వెళ్లే ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. ప్రతి నిత్యం రద్దీగా ఉండే ఈ గేటు తరచుగా వేయడంతోపాటు అంతరాయాలు కలుగుతుండటంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. అండర్ బ్రిడ్జిగానీ, ప్లై ఓవర్‌కానీ ఏర్పాటుచేస్తే గేటు బాధలు తప్పుతాయని రైల్వే అధికారులు చర్యలు తీసుకోవాలని స్తానికులు కోరుతున్నారు.

## రన్ ఫర్ జీసస్ ర్యాలీకి తరలిరండి

కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 6



ఈనెల 8న ఖమ్మంలో జరిగే రన్ ఫర్ జీసస్ ర్యాలీకి మండలం నుండి తరలిరావాలని ఖమ్మం జిల్లా పాస్టర్స్ సంఘం అధ్యక్షులు తన్నీరు మధుసూ ధన్‌రావు అన్నారు. కారేపల్లిలో గురువారం మాట్లాడుతూ క్రైస్తవ సోదరులు రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి హాజరు కావాలని, ఖమ్మం నగరంలోని ఎన్‌టిఆర్ సర్కిల్ నుండి చర్చికాంపౌండ్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంఘం సభ్యులు, ప్రార్ధనాపూర్వకంగా హాజరు కావాలని విజ్ఞప్తి చేసారు.




# రూ. 100 కోట్లతో సత్తుపల్లి పట్టణ అభివృద్ధి పనులు

### -ప్రతిపక్ష పార్టీల కుట్రలను తిప్పి కొట్టండి -11న సత్తుపల్లిలో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి తరలిరండి : సండ్ర



సత్తుపల్లి, ఏప్రిల్ 06, ప్రభాతవార్త: నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ సహాయ, సహకారాలతో రూ. 100 కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు నియోజకవర్గంలో ఇప్పటికే రెండు విడుతలుగా బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడం జరిగిందని మూడవ సారి 11వ తేదీన సత్తుపల్లి పట్టణంలోని తుమ్మూరు రామారావు వీధిలో నిర్వహించ తలపెట్టిన ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పట్టణంలోని ట్రెండ్స్ భవనంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య నాయకులకు దశ, దిశా నిర్దేశం చేశారు. పట్టణంలో మునుపు ఎన్నడూ లేని అభివృద్ధిని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రోత్సా హంతో కోట్లాది రూపాయలతో పలు వీధులలో సీసీ రోడ్లు, బీటి రోడ్లు, రోడ్డుకు ఇరువైపులా డ్రైన్స్ నిర్మాణాలను చేపట్టడం జరిగిందని ఇంకా మిగిలినటువంటి పనులు జరుగుతున్నాయని ఇంకా కావాల్సినటువంటి పనులు మునుముందు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా సమావేశంలో అయన అ న్నారు. పట్టణంలో చేసిన అభివృద్ధి పనులను కర పత్రం రూపేనే ముఖ్యమంత్రి చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలలో ఇంటింటికి వెళ్లి ఆహ్వాన పత్రాలు అందజేసి సమ్మేళనానికి పెద్ద ఎత్తున తరలి వచ్చేలా కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే సండ్ర హితబోధ చేశారు. పదవతరగతి పరీక్షా పత్రాలు లీకేజీలో ముఖ్యపాత్ర పోషించిన బీజేపి ఎంపి బండి సంజయ్, ఆ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చూస్తున్నారని, వీరికి ప్రతిపక్ష పార్టీలు కూడా తోడై కుట్రలు పన్నే పన్నాగాలు పన్నుతున్నారని వారి కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రశ్నా పత్రాల లీకేజీలో బండి సంజయ్ ప్రధాన పాత్ర పోషించి విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు తీరని ద్రోహం చేశాడని, ఆయనపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.

## కంటి వెలుగు శిబిరాన్ని వినియోగించుకోండి



సత్తుపల్లి, ఏప్రిల్ 06, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. గురువారం ఎన్టీఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగును మున్సిపల్ చైర్మన్ మహేష్ ప్రారం భించారు. కంటి ఎంతో మంది కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని కంటి సమస్యలను నియంత్రించే దిశగా ఈ కంటి వెలుగును ప్రభుత్వం చేపట్టిం దన్నారు. ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కళ్ల జోళ్లు అవసరమైన వారికి కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి మందులను పంపిణీ చేస్తుందన్నారు. ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోడూరి సుజాత, వార్డు కౌన్సిలర్ ఎస్కె. చాంద్‌పాషా, తడికమళ్ల ప్రకాష్‌రావు, నాయకులు నడ్డి ఆనందరావు, మదీనాపాషా, రాజ్‌కుమార్, సతీష్ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లినా వానరసేవ మరువని డిఎస్పీ వెంకటేష్

### మూడేళ్లుగా మూగజీవాలపై ఉధారతను చాటుతున్న డిఎస్పీ



సత్తుపల్లి, ఏప్రిల్ 06, ప్రభాతవార్త: సత్తుపల్లి ఏసీపీగా పనిచేసి గత మూడు నెలల క్రితం బధిలీపై పాల్వంచకు డిఎస్పిగా వెళ్లిన వెంకటేష్ ఇక్కడ విధులు నిర్వహించిన సమయంలో పెనుబల్లి మండలంలోని నీలాద్రీశ్వర ఆలయం వద్ద వానరుల సైన్యానికి ఆహారం, పండ్లు పంపిణీ చేస్తూ మూగవాజీవాల పట్ల ఎంతో ఉధారతను చాటుకున్నారు. మరో చోట విధులు నిర్వహి స్తున్నప్పటికీ వానరుల పట్ల ఉన్న ప్రేమతో గురువారం ఆయన నీలాద్రీశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సంచరిస్తున్నటువంటి వానరులకు ఆహారాన్ని అందించి తన మానవత్వాన్ని మరో మారు చాటుకున్నారు. ఈ వానర సైన్యానికి మూడు సంవ త్సరా లపాటు ఆహారాన్ని అందించారు. కరోనా సమయంలో కూడా అరటి పండ్లు, భోజనం, ఆహార పధార్థాలను అందించారు. ఆయ నకు ఎప్పుడు ఖాళీ సమయం దొరికినా వానరులతో సమయాన్ని గడప డానికి ఆసక్తి చూపించేవారు. ఇప్పుడుమరో చోట విధులు నిర్వహి స్తున్నప్పటికీ వానరులతో సమయం కేటాయించుకొని వానరులకు ఆహారాన్ని అందించి వాటి పట్ల ఆయనకు ఉన్న ప్రేమను మరో మారు చాటుకున్నారు.

## 11న రానున్న మంత్రి, ఎంపీలు

ఈనెల 11న తేదీన పట్టణంలోని తుమ్మూరు రామారావు వీధిలో నిర్వహించ తలపెట్టిన ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర రవాణాశాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్, ఎంపి నామా నాగేశ్వరరావు, ప్రముఖ వ్యాపార వేత్త, హెటిరోడ్రగ్ అధినేత, సాయిస్ఫూర్తి కళాశాల చైర్మన్ , రాజ్య సభ సభ్యులు డా. బండి పార్థసారథిరెడ్డి మరో రాజ్య సభ్యులు వద్దిరాజు రవి చంద్ర, ఉమ్మడి ఖమ్మ జిల్లా ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షులు తాత మధుసుధన్ ప్రముఖులు ఈ సమ్మేళనానికి హాజరవు తున్నారని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కె. రఫి, మల్లూరు అంకం రాజు, మండల యూత్ అద్యక్షులు వల్లభనేని పవణ్, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, గ్రాండ్ మౌలాలి, చాంద్ పాషా, ప్రవీణ్, విజయ నిర్మల, పద్మావతి, లక్ష్మీ, అనీల్, రఘు పాల్గొన్నారు.

## నాలుగు జిల్లాల ఫోటోగ్రాఫర్ల క్రికెట్ టోర్నమెంట్



కల్లూరు, ఏప్రిల్ 06, ప్రభాతవార్త కల్లూరు మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 4 జిల్లాల క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం పుల్లయ్య బంజర రోడ్డులో గల అప్పయ్య గుడి ప్రాంగణంలో గురువారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశం జిల్లా కార్యదర్శి మర్రెల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, ఫొటోగ్రాఫర్ల రాష్ట్ర అధ్యక్షులు ఎస్కె. హుస్సేన్ హాజరై మాట్లాడుతూ క్రీడల వలన ప్రతి ఒక్కరికి శరీర దారుఢ్యం, మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. ఫొటోగ్రాఫర్ల ఐక్యతకు దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు పసుమర్తి చందర్‌రావు, మండల రైతు సమన్వయ సమితి సభ్యులు లక్కినేని రఘు, సొసైటి అధ్యక్షులు బోబోలు లక్ష్మణరావు, ఫొటోగ్రాఫర్ల ఖమ్మం జిల్లా అధ్యక్షులు నాగరాజు దేవర, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల నరసింహారావు, కల్లూరు మండల అధ్యక్షులు చల్లా వెంకటేశ్వరరావు, కార్యదర్శి రోజ్ వేణు, కోశాధికారి డేవిడ్, సీనియర్ ఫొటోగ్రాఫర్లు తిరుమలరావు, హబీబ్, బివి. కల్లూరు మండలం ఫొటోగ్రాఫర్ల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిసి రాయితీలను సద్వినియోగం చేసుకోండి



కల్లూరు, ఏప్రిల్ 06, ప్రభాతవార్త సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ బస్సులలో ప్రయాణించాలని, అందరూ ఆర్టిసిను ఆదరించాలని, ఆర్టిసి అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి కోరారు. గురువారం కల్లూరు మండల పరిధిలోని హనుమతండ గ్రామపంచాయితీలో సర్పంచ్ ధారావత్ మోహన్ నాయక్ అధ్యక్షతన జరిగిన ప్రజల వద్దకు ఆర్టిసి కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. దూరాలను దగ్గర చేస్తూ మీ అవసరాలకు ఆసరాగా 90 ఏళ్ళుగా సురక్షిత సేవలు అందిస్తూ మీ మనసులు గెలుచుకున్న ఆర్టిసిను ఆదరించాలని అన్నారు. ఆర్టిసి అనేక రాయితీలను అందిస్తుందన్నారు. శిక్షణ కలిగిన డ్రైవర్లు ఉండటం వలన ఆర్టిసిలో సురక్షిత ప్రయాణం సాధ్యమని అన్నారు. అనంతరం దివ్యాంగులకు రాయితీతో కూడిన బస్‌పాస్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరి కె. హరీష్, గ్రామ పెద్దలు లాల్‌సింగ్, శ్రీను, భూక్య కృష్ణ, బానోతు కృష్ణ, దారావతు లక్ష్మి, భూక్య భూలి, బానోత్ సోని, ఆర్టిసి సిబ్బంది కిన్నెర ఆనందరావు, కంచి శాంసన్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెనుబల్లిలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర



పెనుబల్లి, ఏప్రిల్ 06, ప్రభాతవార్త పెనుబల్లి మండలంలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర కొనసాగుతంది. గురువారం మండల పరిధిలోని అగ్రహారం, కోండ్రుపాడు, గణేష్‌పాడు, ముత్తగూడెం గ్రామాలలో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అభివృద్ధి ప్రధాత, ఏఐసిసి సభ్యులు, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, ఇంటి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలుపుతూ రాహుల్‌గాంధి సందేశ పత్రముతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన ఛార్జిషీట్‌ని ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి మనోహర్‌రెడ్డి, కొండూరు కిరణ్, వడ్లమూడి కృష్ణయ్య, గరిమెళ్ళ సత్యనారాయణ, మాచినేని మోహన్‌రావు పాల్గొన్నారు.

## పదవ తరగతి పేపర్ లీక్ పాపం బీఆర్ఎస్, బీజేపీలదే



పెనుబల్లి రూరల్, మార్చి 06, ప్రభాతవార్త: హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా నాయకుల అగ్రహారం కోండ్రుపాడు, గణేష్‌పాడు, కొత్తగూడెం గ్రామాలలో పర్యటిస్తూ పేపర్ లీక్ పాపం బీఆర్ఎస్ , బీపీలదేనని టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజి మంత్రి సంభాని చంద్రశేఖర్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి ఇంటింటికి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రాహుల్ గాంధీ సందేశ పత్రాలను పంపిణీ చేయడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన చార్జ్ షీట్‌లను ప్రజలకు అందజేశారు. బీఆర్ఎస్, బీజేపీ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నాయని విమర్శించారు. అసమర్ధత పాలనతో వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ దేశాన్ని, రాష్ట్రాన్ని సర్వ నాశనం చేస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏక కాలంలో రైతులకు రూ. 2 లక్షలు రుణ మాఫీ చే స్తామని, ఆడ పడుచులకు గ్యాస్ అందిస్తామని, ఇందిరమ్మ ఇండ్లకు రూ.5 లక్షలు సాయం చేస్తామని, అధికారంలోకి రాగానే మొదటి ఏడాదిలోపే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెలికాని రాజబాబు, ఉపాధ్యక్షులు వడ్లమూడి కృష్ణయ్య, పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, దేవేంద్రబాబు, కాకా వెంకటేశ్వర్లు, బెల్లం కొండ సీతారాములు, జక్కంపూడి సురేష్, పోతురాజు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాపురం గిరిజన రైతులు రాస్తారోకో, రహదారి దిగ్బంధం

## -తహసీల్దారుతో గిరిజన మహిళలు వాదోపవాదాలు-తహసీల్దార్ కారు అద్దాలు స్వల్పంగా ధ్వంసం



*నేలకొండపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:* తమ పొలాలకు వెళ్ళేందుకు రహదారి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, ఏఐకేఎస్ ఆధ్వర్యంలో తిరుమలాపురం గ్రామ గిరిజన రైతులు గురువారం నేలకొండపల్లి లోని పాత పెట్రోల్‌బంక్ సెంటర్ నందు రోడ్డు పై బైటాయించి ధర్నా, రాస్తారోకో, రహదారి దిగ్బందనంతో ఆంధోళన నిర్వహించారు. దీంతో ఖమ్మం–కోదాడ ప్రధాన రహదారి పైన భారీ సంఖ్యలో వాహనాలు నిల్చి పోయాయి. తమకు వెంటనే న్యాయం చెయ్యాలని వారు నినాధాలు చేసారు. గత కొన్నేళ్ళుగా తమ పొలాలకు వెళ్ళే రహదారి పరిష్కారం కోసం సంభందిత అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఎటువంటి

పరిష్కారం చేయకపోవడంతో తాము రోడ్డు పైన ఆంధోళన చెయ్యాల్సి వచ్చిందని గిరిజన రైతులు చెప్పారు. దాదాపు గంటన్నర సేపు మండుటెండలో వారు ఆంధోళన జరిపారు. పోలీసులు నచ్చ చెప్పేందుకు ప్రయత్నించినా ఆంధోళనాకారులు వినకపోగా ఎస్సైతోనే వాదనకు దిగారు. ఈ ఆంధోళన విషయం తెల్సుకున్న నేలకొండపల్లి మండల తహసీల్దార్ దార ప్రసాదు సంఘటనా స్దలంకు చేరుకోగా కొంత సేపు గిరిజన మహిళలు తహసీల్దార్‌తో వాదోపవాదనలు చేసారు. తహసీల్దార్ కారు అద్దాలు స్వల్పంగా ద్వంసమైనాయి. చివరికి తహసీల్దార్ దార ప్రసాదు గిరిజన రైతులకు వారం, పది రోజులలో రహదారి సమస్య పరిష్కారిస్తానని హామీ ఇవ్వడంతో వారు ఆంధోళన విరమించి వెళ్ళారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాదు, జిల్లా నాయకులు మహ్మద్ మౌలాన, దండి సురేష్, నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు, మండల సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, మండల సిపిఐ నాయకులు కనకబండి సీతారాములు, బాగం నర్సింహారావు, ఏఐకేఎస్ గిరిజన రైతు నాయకులు భూక్య వెంకటేశ్వర్లు, భాణోత్ రంజిత్, భూక్య రవి, తేజావత్ రూప్లా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



*ఖమ్మం రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:* బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా పాలేరు అసెంబ్లీ ఖమ్మం రూరల్ మండలం మద్దివారిగూడెంలో ఆవిర్భావ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంకోసం, ధర్మంకోసం ఎటువంటి ప్రతిఫలాపేక్ష లేకుండా నిరంతరం సమాజం కోసం పరితపించే కార్యకర్తల సమూహమే బీజేపీ అని అన్నారు. సమాజం కోసం నిరంతరం శ్రమించే అనేక మంది కార్యకర్తల త్యాగాల పునాదుల మీద బీజేపీ నేడు ప్రపంచంలోనే ఎక్కువ క్రీయాశీలక సభ్యులుగా సభ్యత్వం కలిపి ఉన్న అతిపెద్ద రాజకీయ పార్టీగా రూపుదిద్దుకుందని, కేంద్రంలో నరేంద్రమోడీ నాయకత్వంలో 303 లోక్‌సభ సీట్లతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత బీజేపీదే అన్నారు. అదేవిధంగా పాలేరు అసెంబ్లీలో బీజేపీ విస్తరణ వేగంగా జరుగుతుందని, పార్టీలో నూతనంగా చేరుతున్న వారిని సాదరంగా స్వాగతిస్తామని, కేసీఆర్ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు బీజేపీతో కలిసి రావాలన్నారు. మద్ది రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉపేందర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి విజయరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు వీరెల్లి లక్ష్మయ్య, చీమలదారి విశ్వనాథం, బానియా నాయక్, వెంకన్న, లక్ష్మారెడ్డి, మద్దివారిగూడెం గ్రామశాఖ కొండా బాలకృష్ణ, సంజీవరావు, వీరేంద్రచారి, ఉపేందర్ వీరబాబు, వెంకటరెడ్డి, వీరభద్రం, ప్రసాద్, మహేష్ పాల్గొన్నారు.

# రవాణా ఖర్చు లేకుండా మిర్చి కొనుగోలు: విద్యాచందన





*తిరుమలాయపాలెం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:* ఆరుగాలం కష్టపడి పండించిన మిర్చి రైతులకు ఎస్ఎస్‌జీ గ్రూపుల ద్వారా మిర్చి కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యాచందన అన్నారు. గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో రైతులు పండించిన మిర్చిని కల్లాల వద్దకు వెళ్లి పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఎలాంటి రవాణా ఖర్చులు లేకుండా మిర్చి కొనుగోలు చేసేందుకు నేరుగా కల్లాల వద్దకు వచ్చి మిర్చిని కొనుగోలు చేస్తామని, మిర్చి పరిశీలకులు వారు కేటాయించిన రేట్‌కి రైతుకు నచ్చినట్లయితే వారికి బస్తాలు కూడా ఎస్ఎస్‌జీ గ్రూపుల ద్వారా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం, ఏపీవో నర్సింహారావు, ఏపీఎం అలివేలుమంగ, సీసీలు కొండబాల సావిత్రి, నాగేశ్వరరావు, రైతులు సహదేవ, రమేష్, జలంధర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### వేసవి దాహార్తిని తీర్చేందుకు

# చలివేంద్రాలు దోహదం

*కామేపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త* వేసవి దాహార్తిని తీర్చేందకు చలివేంద్రాలు ఎంతగానో దోహదపడుతాయని రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య అన్నారు.కామేపల్లి బస్టాండ్ సెంటర్‌లో మొండ్రు పుల్లయ్య గురుస్వామి ఆధ్వర్యంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన అయ్యప్ప చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు.చల్లటి మంచినీళ్ళను ప్రయాణీకులు, గ్రామస్తులకు అందించి ప్రారంభించారు.అనంతరం అచ్చయ్య మాట్లాడుతూ అందరికి అందుబాటులో నెలకొల్పిన చలివేంద్రాన్ని ప్రజలు,ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతి ఏటా పుల్లయ్య స్వామి ప్రయాణీకులు,ప్రజలకు చల్లటి మంచినీళ్ళు, మజ్జిగను అందజేస్తూ వారి వేసవి దాహార్తిని తీరుస్తున్నందుకు మొండ్రు పుల్లయ్యను అభినందించారు.పుల్లయ్య కృషి పట్టుదలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో అవధూతేంద్ర భక్తమండలి కన్వీనర్ గొట్టుపర్తి శివాజీ, తాళ్ళూరి జనార్ధన్, ఆరుద్ర బ్రహ్మం, అజ్మీర బన్సీ, కాపర్తి వెంకటచారి, అజ్మీర రాజునాయక్, జర్పల దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు 12రకాల నిత్యావసర సరుకులు అందజేయాలి

*కామేపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:* రేషన్‌షాపుల ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలకు 12రకాల నిత్యావసర సరుకులను అందజేయాలని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌వీ రాకేష్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.గురువారం కామేపల్లి మండలంలోని కొత్త లింగాల, పాత లింగాల, జాస్తిపల్లి తదితర గ్రామాల్లో రేషన్ కార్డు లబ్ధిదారులకు 12రకాల నిత్యావసర వస్తువులను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గోడపత్రికలను ఆవిష్కరించారు. సంత కాల సేకరణ చేశారు.ఈ కార్యక్రమంలో దాసు,రాజు,రాము, పాల్గొన్నారు.

## ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు

మండలంలో 10వ,తరగతి పరీక్షలను గురువారం కట్టుదిట్టమైన భద్రత మధ్య ప్రశాంతంగా నిర్వహించారు. కామేపల్లి, ఎంజేపల్లి కేంద్రాల్లో నిర్వహించారు.ఆయా కేంద్రాలను తహశీల్దార్ కోట రవికుమార్, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ విధించి ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ సారథ్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.పరీక్షలకు మొత్తం 366మంది విద్యార్థులు హాజరైయ్యారు.




# బిజేపి బలోపేతం కోసం పని చేయాలి



*నేలకొండపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:* బిజేపి పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు సైనికుల్లాగ పని చేయాలని నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు పిలుపు నిచ్చారు. బిజేపి పార్టీ 43వ ఆవిర్బాంవ దినోత్సవంను పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి నందు బిజేపి జండాను ఆయన ఎగురవేసారు. ఈ సందర్బంగా మన్నె కృష్ణారావు మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడి బిజేపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ది, సంక్షేమ పధకాలను బిజేపి శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలను చైతన్యపర్చాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్, బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యుడు కోటి హనుమంతరావు, బిజేపి జిల్లా, మండల నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, కాళింగ వెంకటేశ్వరు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్గి ఉండాలి



*నేలకొండపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:* సిపిఆర్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్గి ఉండాలని మంచుకొండ పిహెచ్‌సి డాక్టర్ సంధ్యారాణి వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు బోదులబండ, నేలకొండపల్లి పిహెచ్‌సిలకు చెందిన ఏఎన్ఎంలు, ఆశ వర్కర్‌లు, వైద్య సిబ్బందికి సిపిఆర్ పట్ల ఆమె అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎవ్వరికైనా హటాత్తుగా గుండె కొట్టుకుపోవడం ఆగిపోయి, స్పర్శ కోల్పోయినప్పుడు వారికి సిపిఆర్ ఏవిధంగా చేసి ప్రాణాలు కాపాడాలో ఆమె వివరించి చెప్పారు. ఈ సందర్బంగా డాక్టర్ సంధ్యారాణిని హస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారిరచ్చ శ్రావణ్‌కుమార్, డాక్టర్ ఎస్.గీత, పిహెచ్‌ఎన్‌లు చావ దుర్గ, వాణి, పల్లె దవాఖాన డాక్టర్ నిరోషారెడ్డి, ఎమ్మెల్‌హెచ్‌పిలు అనూష, ఉమామహేశ్వరి, హెచ్‌ఇవోలు వీరన్న, చంద్రశేఖర్, సూపర్‌వైజర్‌లు, ఏఎన్ఎంలు, ఆశ వర కర్‌లు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ స్దలంను పరిశీలించిన బిఆర్ఎస్ నేతలు



*నేలకొండపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:* ఈ నెల 9వ తేదీన వ్యవసాయ మార్కెట్ యార్డు నందు జరుపతల పెట్టిన మండల బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కోసం వ్యవసాయ మార్కెట్ స్దలంను గురువారం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపేందరరెడ్డి వ్యక్తిగత సహాయకులు శ్రీనివాసరెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్ , పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, గొలుసు రవి, వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కొండా కనకప్రసాదు, బచ్చులకూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# 14న వైభవంగా అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహావిష్కరణ

- గొర్రెలు పంపిణీకి శ్రీకారం
- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



**ఖమ్మం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహావిష్కరణ ఏప్రిల్ 14న వైభవోపేతంగా జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఆమె రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి గొర్రెల పంపిణీ, అంబేద్కర్ జయంతి వేడుకలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్‌తో కలిసి సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయ వీడియో సమావేశం మందిరం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతి కుమారి మాట్లాడుతూ.. ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో నిర్మించిన 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరుగుతుందని, దీనిని విజయవంతం చేసేందుకు మండల కేంద్రం నుంచి బస్సులు నడపాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుండి 300 మంది అంబేద్కర్ విగ్రహావిష్కరణకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి నియోజకవర్గం నుంచి 6 బస్సులతో ప్రజలను తరలించాలని, స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ మండల కేంద్రం నుంచి బస్సులు నడపాలన్నారు. ఈ కార్యక్రమానికి తప్పనిసరిగ్గా మధ్యాహ్నం 1 వరకు హైదరాబాద్ చేరుకునేలా జిల్లాస్థాయిలో ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రజలకు టిఫిన్, లంచ్, డిన్నర్ ఏర్పాట్లు చేయాలని, ప్రతి బస్సుల్లో పోలీస్ అధికారి, ప్రభుత్వ అధికారిని నియమించి బాధ్యతలు అప్పగించాలని, బస్సు తిరిగి మండల కేంద్రాలకు చేపే వరకు జిల్లాస్థాయిలో మానిటరింగ్ చేయాలని పేర్కొన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్‌తో త్వరలో ప్రారంభిస్తామని, దానికి అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. రెండవ విడత క్రింద ఎంపిక చేసిన 3.38 లక్షల లబ్దిదారులలో మరణించిన వారి నామిని వివరాలు సేకరించి వారికి గొర్రెల యూనిట్లను పంపిణీ చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ.. గొర్రెల పంపిణీ, అంబేద్కర్ జయంతిపై పలు సూచనలు చేశారు. రెండవ విడత గొర్రెల పంపిణీపై మండల ప్రత్యేక అధికారులు, సొసైటీ సభ్యులు, లబ్దిదారులకు అవగాహన కార్యక్రమాలు, లబ్దిదారుల నుండి వాటా సేకరణ ప్రారంభించాలని తెలిపారు. విగ్రహావిష్కరణకు వెళ్లే బస్సుల్లో అవసరమైన స్నాక్స్, వాటర్ బాటిల్స్, బ్రేక్‌ఫాస్ట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శిరీష, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వేణు మనోహర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి విద్యాచందన, జిల్లా రవాణాశాఖ అధికారి కిషన్‌రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ కె. సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి వి.వి. అప్పారావు, ఖమ్మం, కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీరామ్, మున్సిపల్ కమీషనర్‌లు అనిత, రమాదేవి, ఖమ్మం అసిస్టెంట్ కమీషనర్ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## రామయ్య హుండీ ఆదాయం రూ.2,08,56,332లు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో గురువారం దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఆర్. రమాదేవీ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. లెక్కింపు అనంతరం ఆర్.రమాదేవీ మాట్లాడుతూ .. రాముల వారి హుండీ ఆదాయం రూ. 2,08,56,332లు వచ్చిందని, వీటిలో బంగారం 218 గ్రాములు, వెండి 1.445 కేజీలు వచ్చిందని తెలిపారు.అదేవిధంగా యూ.ఎస్ డాలర్స్ 388, ఆస్ట్రేలియా 15 డాలర్లు, ఈజిప్ట్ 30 ఈరో, నేపాల్ 60 రూపీ, మల్దీవ్స్ 10 రూబియా, న్యూజిల్యాండ్ 25 డాలర్స్, ఖ్వాటర్ 10 రియా, మలేషియా 110 రింగిట్స్, కువైట్ 3 ధీరామ్స్, కనడా 20 డాలర్స్, యూఏఈ 10 ధీరామ్స్, భూటాన్ 110 డాలర్స్ వచ్చినవని వివరించారు. చివరి సారిగా హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఫిబ్రవరి 02వ తేదీ 2023న నిర్వహించామని, 63 రోజులకు భద్రాద్రి రామయ్య హుండీ ఆదాయం రూ.2,08,56,332 వచ్చినట్లు తెలియజేశారు.



## 8న మహాధర్నా

-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 06:** ఈ నెల 8న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటలకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ సింగరేణి సంస్థ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా ఇల్లందు గెస్ట్‌హౌజ్ నందు విలేకర్లతో మాట్లాడారు. ఈ మహాధర్నా కార్యక్రమంలో జిల్లా ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, యుజన నాయకులు, టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు, సింగరేణి కార్మిక వర్గం, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మణుగూరు మండల ప్రజా ప్రతి నిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పేదల కళ్లల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు

- రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** పేదల కళ్లల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. నగరంలోని 25వ డివిజన్ మేదర బజార్‌లోని బస్తీ దవాఖానాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మంత్రి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం క్రింద మంగళవారం నాటికి 3 లక్షల 58 వేల 48 మందికి కంటి పరీక్షలు నిర్వహించినటునట్లు, ఇందుకు లక్షా 71వేల 299 మంది పురుషులు, లక్షా 86వేల 598 మంది స్త్రీలు, 103 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారన్నారు. 283 గ్రామ పంచాయతీలు, 66 వార్డుల్లో కార్యక్రమం పూర్తిచేసినట్లు, 43 గ్రామ పంచాయతీలు, 12 వార్డుల్లో పురగతిలో ఉన్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష అనంతరం 79 వేల 923 మందికి రీడింగ్ కళ్లద్దాలు అందజేసినట్లు, 49 వేల 763 మందికి ప్రిస్కిప్షన్ కళ్లద్దాలు అవసరం గుర్తించి ఆర్డర్ అనంతరం 30వేల 409 మందికి అందజేసినట్లు, 2 లక్షల 28వేల 360 మందికి కంటి సమస్యలు లేనట్లు, అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు సైతం చేయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ.. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమానికి మంచి స్పందన ఉందన్నారు. గ్రామాల్లో ముందస్తుగా శిబిరం ఏర్పాటు గురించి టాం టాం ద్వారా విస్తృత ప్రచారం చేపడుతున్నట్లు, శిబిరానికి హాజరు కావాల్సిందిగా ఆహ్వాన పత్రికలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్లు గోళ్ల చంద్రకళ, ప్రసాద్, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిణి డాక్టర్ బి. మాలతి, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**



ఖమ్మం నియోజకవర్గ పరిధిలో మంజూరైన 1.78 కోట్ల రూపాయల విలువల కళ్యాణలక్ష్మీ చెక్కులను గురువారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వీడీవోస్ కాలనీలో గల తన క్యాంప్ కార్యాలయంలో 178 మంది లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని, ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ వంటి పథకాలను ప్రవేశపెట్టారని, దీని వలన పేద కుటుంబాలకు పెండ్లిళ్ల భారం తగ్గిందన్నారు. నేడు ఒకేసారి 178 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులు ఇవ్వడం జరిగిందని, నేటి వరకు 8106 చెక్కులకు గాను 76.13 కోట్ల రూపాయలు అందజేయడం గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్డీవో రవీంద్రనాథ్, కార్పొరేటర్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.